అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 316 | 27-12-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## మా అయ్య మొగోడు..

# తెలంగాణ తెచ్చిన మొనగాడు

- మా అయ్య పేరు బరాబర్ చెప్పకుంటా
- రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు
- దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో
- ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు
- ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి
- బిఆర్ఎస్‌లో ఉంటే అరికెపూడి ఎక్కడికి పోయినట్లు
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్

2 లో..



కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు.

## సాహస బాలలకు బాల

# పురస్కార్ అవార్డులు



అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ముర్ము

2 లో..



న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లి దండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు.



2

## ఢిల్లీ కాలుష్యంపై సుప్రీం చీఫ్ జస్టిస్ ఆందోళన

## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# సిట్ దూకుడు



**ఆరా మస్తాన్ రెండోసారి విచారణ**

**సిట్ విచారణకు సహకరిస్తానని చెప్పిన మస్తాన్**

2 లో..

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో భాగంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, 'ఆరా' పోల్ స్ట్రాటజీస్ సంస్థ వ్యవస్థాపకుడు ఆరా మస్తాన్‌ను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక దర్యాప్తు బృందం శుక్రవారం విచారించింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన నూతన సిట్ ఈ విచారణ ప్రారంభించింది. ఈ విచారణ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.



# రేవంత్ మెరిట్ కోటా సిఎం

- కెటిఆర్ మేనేజ్‌మెంట్ కోటా మంత్రి
- కెసిఆర్ పిట్టకథలు చెప్పి రాష్ట్రాన్ని దోచాడు
- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌లో ప్రజలు బుద్ధి చెప్పారు
- కెటిఆర్ ఇకనైనా విమర్శలు మాని నిర్మాణాత్మకంగా పనిచేయాలి
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా

2

# బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడు దీపు చంద్ర దాస్ హత్య...

హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి

బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల భారత్ ఆందో ళన వ్యక్తం చేసింది. గత వారం 25 ఏళ్ల దీపు




చంద్ర దాస్‌ను దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ హత్యను భారత్ తీవ్రంగా ఖండించింది. బంగ్లాదే శ్‌లోని హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు సహా ఇతర మైనారిటీలపై నిరంతర దాడు లు ఆందోళన కలిగిస్తున్నాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో వచ్చే సంవత్సరం జరగబోయే ఎన్నికలు పారద ర్శకంగా జరగాలని కోరుకుంటున్నామని ఆయన అన్నారు. మూక దాడుల్లో ఇటీవల ఇద్దరు హిందూ మతానికి చెందిన వ్యక్తులు మరణించిన విషయం విదితమే. బంగ్లా దేశ్‌లోని మైమెన్‌సింగ్ నగరంలో దీపు చంద్ర దాస్ అనే హిందూ యువకుడిని హతమార్చిన ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు.

## 42శాతం రిజర్వేషన్లతో ఎంపీటీసీ,

# జడ్పీటీసీ ఎన్నికలు

### సిఎం రేవంత్‌కు ఆర్. కృష్ణయ్య లేఖ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను బీసీ భవన్‌లో ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు చేసిన తర్వాత నిర్వహించాలని కోరారు. అలా చేయకుండా ఎన్నికలకు వెళితే జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరఫున పెద్దఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డిసి ప్రకారం స్థానిక సంస్థలలోని బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు.

## మన్మోహన్ సింగ్‌కు సిఎం

# రేవంత్ నివాళి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మొదటి వర్ధంతి సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఘనంగా నివాళి అర్పించారు. మన్మోహన్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి సిఎం తదితరులు నివాళులు అర్పించారు. ఈ క్రయక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డిలు ఉన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యింది



### గజ్వెల్ నియోజకవర్గంలోనే సర్పంచ్‌లు గెలవలేదు

### కెఇఆర్‌కు అందుకే గుబులు పట్టుకుంది

### మంత్రి వివేక్ వెంకటస్వామి ఎద్దేవా

మెదక్, అక్షరకలం ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యిందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అందుకే కేసీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మెదక్ జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి.. గజ్వేల్ లో తొంబైకి పైగా స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచారని అన్నారు. దీంతో కేసీఆర్ గుండెల్లో గుబులు మొదలైందని ఎద్దేవా చేశారు. ఓటమిని భరించలేక తోలు తీస్తా అని కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలకు దిగుతున్నారని అన్నారు. కేసీఆర్ తనను గెలిపించిన గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టించుకోలేదు కానీ తోలు తీస్తాడంట. గతానికంటే ఎక్కువగా దుబ్బాక లో 56 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందని అన్నారు. సిద్దిపేటలో సర్పంచ్ క్యాండిడేట్ దొరకడమే కష్టంగా ఉండేది.. కానీ ఇప్పుడు ప్రతి స్థానంలో అభ్యర్థిని పెట్టాం కొన్ని గెలిచాం అన్నారు. కార్యకర్తల కష్టం వల్లే ఇన్ని స్థానాలు గెలుపొందాం అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పథకాలపై ప్రజలలో మంచి స్పందన ఉందన్నారు. పార్టీ శ్రేణులు ప్రజల్లో ఉండి వారి కష్టాలు, సమస్యలు తెలుసుకోండి. అప్పుడే నాయకుడికి ప్రజలకు మధ్య బాండింగ్ ఏర్పడుతుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎక్కువ నిధులు , ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వమని ముఖ్యమంత్రి కోరానని అన్నారు. జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు బలం లేదు అన్నారు.. ఇరవై వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందాం. గెలిచిన సర్పంచులందరినీ ముఖ్యమంత్రితో కలిపిస్తా.. మీ శ్రమ గొప్పది.. కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ సర్పంచ్ ఎన్నికల్లో చూపించారని వారిని అభినందించారు.

# ఢిల్లీ కాలుష్యంపై సుప్రీం చీఫ్ జస్టిస్ ఆందోళన

### పర్యావరణవేత్తలే పరిష్కారం కనుగొనాలి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. శుక్రవారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచిక ప్రమాదకర స్థాయిలో నమోదైంది. అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగా నమోదయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని నగరంలో తీవ్ర కాలుష్యంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలుష్య సంక్షోభానికి పర్యావరణ నిపుణులు సమర్థవంతమైన పరిష్కారాన్ని కొనుగొంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఓ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. 'ఢిల్లీని పీడిస్తున్న వాయు కాలుష్య సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ఉపశమనం కలిగించే విధానాల కంటే.. దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు అవసరం. ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారుతున్న ఈ వాయు కాలుష్య సమస్యకు నిపుణులు పరిష్కారం కనుగొంటారని నాకు నమ్మకం ఉందని అన్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శుక్రవారం ఉదయం రాజధాని నగరంలో గాలి నాణ్యత గణనీయంగా క్షీణించింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో నగరంలో ఓవరాల్ ఏక్యూఐ లెవెల్స్ 305గా నమోదైంది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచిక 390గా నమోదైంది. బవానాలో 379, నరేలా ప్రాంతంలో 356, ఆర్కే పురంలో 320గా ఏక్యూఐ నమోదైంది. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగ్గా నమోదైంది. ఔ÷ూఎ÷ ద్వారకలో 253, అరబిందో మార్గ్ (258), మందిర్ మార్గ్ (234), ఎఉఎ విమానాశ్రయం ÷3 (239)గా గాలి నాణ్యత నమోదైంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

### ఆరా మస్తాన్ రెండోసారి విచారణ

### సిట్ విచారణకు సహకరిస్తానని చెప్పిన మస్తాన్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో భాగంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, 'ఆరా' పోల్ స్టాటజీస్ సంస్థ వ్యవస్థాపకుడు ఆరా మస్తాన్‌ను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక దర్యాప్తు బృందం శుక్రవారం విచారించింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన నూతన సిట్ ఈ విచారణ ప్రారంభించింది. ఈ విచారణ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే రెండు సార్లు పోలీసులు ఆరా మస్తాన్‌ను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈసారి విచారణలో భాగంగా ఆయన గతంలో ఇచ్చిన స్టేట్‌మెంట్లను తిరిగి పరిశీలించి, కన్ఫర్మేషన్ కోసం అదే ప్రశ్నలను మరోసారి అడిగినట్లు తెలుస్తోంది. సిట్ అధికారులు 2020 సంవత్సరం నుంచి ఆరా మస్తాన్ వివిధ కీలక రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో మాట్లాడిన ఫోన్ కాల్స్ రికార్డింగ్స్‌ను సమగ్రంగా పరిశీలించారు. ఈ కాల్ డేటా ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందా? జరిగితే ఎవరి ఆదేశాల మేరకు జరిగింది? అనే అంశాలపై సిట్ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. సిట్ అధికారుల విచారణ అనంతరం ఆరా మస్తాన్ మీడియాతో మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ తనను ఈరోజు విచారణకు రావాలని పిలిచిందని అన్నారు. అధికారుల పిలుపు మేరకే తాను హాజరయ్యానని తెలిపారు. గతంలో అడిగిన ప్రశ్నలనే మరోసారి అడిగి, తన వాంగ్మూలాన్ని నిర్ధారించు కున్నారని వెల్లడించారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను స్పష్టమైన సమాధానాలు ఇచ్చానని చెప్పుకొచ్చారు. తన ఫోన్ ట్యాపింగ్ 2020 సంవత్సరం నుంచే జరుగుతోందన్న అనుమానం ఉందని తెలిపారు. అప్పటి నుంచి తన కాల్స్, కమ్యూనికేషన్‌పై నిఘా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని విచారణలో సిట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిందని ఆరా మస్తాన్ అభిప్రాయపడ్డారు. గతంతో పోలిస్తే ఇప్పుడు విచారణ మరింత సమగ్రంగా, స్పష్టంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. నూతన సిట్ దర్యాప్తు ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ కేసు త్వరలోనే ఒక స్పష్టమైన దశకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని సిట్ అధికారులు తనకు చెప్పారని అన్నారు. తాను చట్టపరమైన పక్రియలకు పూర్తిగా సహకరిస్తానని, నిజాలు బయటకు రావాలన్నదే తన ఆకాంక్ష అని ఆరా మస్తాన్ స్పష్టం చేశారు. ఈ కేసులో సిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తోండటంతో రానున్న రోజుల్లో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని రాజకీయ, న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది ఫలితం రాష్ట్ర రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# రేవంత్ మెరిట్ కోటా సిఎం

### కెటిఆర్ మేనేజ్‌మెంట్ కోటా మంత్రి

### కెసిఆర్ పిట్టకథలు చెప్పి రాష్ట్రాన్ని దోచాడు

### కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌లో ప్రజలు బుద్ధి చెప్పారు

### కెటిఆర్ ఇకనైనా విమర్శలు మాని నిర్మాణాత్మకంగా పనిచేయాలి

### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రేవంత్ రెడ్డి మెరిట్ కోటాలో సీఎం అయితే... నువ్వు మేనేజ్‌మెంట్ కోటాలో రాజకీయాల్లోకి వచ్చావంటూ కేటిఆర్‌ను ఉద్దేశించి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. అదే కోటాలో వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే అయి.. మంత్రి అయ్యావంటూ వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా జడ్పీటీసీ, ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా గెలిచి.. ప్రస్తుతం సీఎం అయ్యారని వివరించారు. మెరిట్ కోటా, పేమెంట్ కోటా, మేనేజ్‌మెంట్ కోటా ఎవరిదో తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి అయిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ఎప్పుడు అధికారం తమకే ఉంటుందని బీఆర్ఎస్ హయాంలో నియంత పాలన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని రేవంత్ రెడ్డి ఓడించి ఇంటికి పంపారని చెప్పారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేతిలో మీకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఛాలెంజ్ స్వీకరించాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఐరెన్ లెగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అభివర్ణించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుండుసున్నా వచ్చిందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో తాను ఏదో పొడిచానని చెప్పుకున్న కేటీఆర్‌ను కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారని గుర్తు చేశారు. పిచ్చి ఆలోచనలు మానుకోవాలంటూ కేటిఆర్‌కు ఆయన హితవు పలికారు. నిర్మాణత్మక ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించాలంటూ బిఆర్ఎస్ నేతలకు సూచించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకుని రావాలంటూ కేటీఆర్‌కు తెలిపారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాను కేటీఆర్ తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇవ్వాలని కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. తాను బూతులు మాట్లాడతానంటూ కేటీఆర్ అంటున్నారన్నారు.

# సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

## అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**




న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి




అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం అమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు. ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది. కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరపున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరపున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచినీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి ప్రశంసించిన సైన్యం అతడి చదువుకయ్యే ఖర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో తాజాగా శ్వాన్ సింగ్‌ను ఇప్పుడు బాలల పురస్కారం వరించింది. ఈ అవార్డును తాను కలలో కూడా ఊహించలేదని చిన్నారి సంతోషం వ్యక్తంచేశాడు. ఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ నిర్వహిస్తారు.

# మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు

### మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటా

### రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు

### దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో

### ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు

### ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి

### బిఆర్ఎస్‌లో ఉంటే అరికెపూడి ఎక్కడికి పోయినట్లు

### సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్

**హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి**

కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బ్జడెట్ సరిపోతుందా అని ప్రశ్నించారు. బ్యాగులు మోసి జైలుకెళ్లి.. పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు వేశారు. ఢిల్లీకి సంచులు మోసి పదవులు కాపాడుకుంటున్నాడని ఆరోపించారు. మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎక్కడపోయాయని అడిగితే నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా అంటున్నాడని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమంటే నీ లాగుల తొండలు ఇడుస్తా అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లుపొల్లు తిడతానని స్పష్టం చేశారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి ఇష్టారీతిన మొరుగుతున్నాడని అన్నారు. అమ్మ గీతమ్మ రేవంత్ రెడ్డిని కట్టేయ్.. లేదంటే ఎవరినన్న కరిచేలా ఉన్నాడని విమర్శించారు. కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రాకుండా చేస్తానని రేవంత్ రెడ్డి శపథం చేస్తున్నాడని తెలిపారు. జనవరి 1 నుంచి మహిళలకు రూ.2500 ఇస్తానని శపథం చేయాలని రేవంత్ రెడ్డికి సూచించారు.



శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే.. అనిల్ రెడ్డి పార్టీలో చేరినప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని అరికెపూడి గాంధీకి సవాలు విసిరారు. ఎమ్మెల్యే పేరులో గాంధీ మాత్రమే ఉందని.. కానీ చేసేది భూకబ్జాలు అని విమర్శించారు. అల్విన్ కాలనీలో సమావేశం పెడతామంటే ఫంక్షన్ హాలు యజమాని బెదిరించాడని తెలిపారు. హైదరాబాద్ చరిత్రలో ఎవరితో సంబంధం లేకుండా బీఆర్ఎస్‌కు జీహెచ్ఎంసీ కార్పొరేషన్‌ను అప్పజెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని 23 ఎమ్మెల్యేలను గెలిపించారని అన్నారు. హైదరాబాద్ వాసులందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌కు పట్టం కట్టారని తెలిపారు. 40శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సరైన నాయకులకు అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. స్థానిక నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో కొట్లాడి పనులు చేయిస్తామని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు గెలిస్తే కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేస్తారంటా అని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌ను ఎన్ని ముక్కలు చేసినా ఓట్లు వేసేది ప్రజలే అని అన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు భూకబ్జాలు చేస్తున్నాడని కేటీఆర్ అన్నారు. మంత్రి కొడుకుపై కేసు పెట్టిన అబీబుల్లాఖాన్‌ను బదిలీ చేశారని తెలిపారు. గన్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కూతురే స్వయంగా చెప్పిందని గుర్తుచేశారు.



# గుజరాత్ కచ్‌లో స్వల్ప భూ ప్రకంపనలు

**గాంధీనగర్,**

గుజరాత్‌లోని కచ్ జిల్లాలో భూ ప్రకంపనలు సంభవించాయి. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ప్రకంపనలు వచ్చాయి. ఈ భూ ప్రకంపనల తీవ్రత రిక్టర స్కేలుపై 4.4 గా నమోదు అయింది. ఈ మేరకు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. ఈ భూ ప్రకంపల కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. 23.65 డిగ్రీల నార్త్ లాటిట్యూడ్, 70.23 ఈస్ట్ లాంగిట్యూడ్ మధ్య 10 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలు సంభవించిన వెంటనే ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ప్రకపంనల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం అందలేదని ఉన్నతాధికారులు వివరించారు. మరోవైపు ఈ కచ్ జిల్లాలో తరచూ భూ ప్రకంపనలు సంభవిస్తున్న సంగతి తెలిసిందే. కానీ స్వల్ప భూ ప్రకంపనలతో ఇక్కడ భూకంపాలు సంభవిస్తున్నాయి. 2001లో గుజరాత్‌లో భారీ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోగా.. లక్షలాది మంది గాయపడ్డారు. ఈ వరుస భూప్రకంపనల కారణంగా.. స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# బ్రహ్మోస్ క్షిపణులకు ఎంతో డిమాండ్: కేంద్రమంత్రి జితేంద్రసింగ్

**తిరుపతి**

దశాబ్ద కాలంగా స్టార్టప్‌లలో భారత్ దూసుకెళ్తోందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అన్నారు. స్పేస్ ఎకానమీలో 8వ స్థానానికి చేరుకున్నామని చెప్పారు. ఐటీ, టెలికాం రంగాల్లో పెట్టుబడులను సరళతరం చేసినట్లు వివరించారు. తిరుపతి భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. 'గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 81వ ర్యాంక్ నుంచి 38వ ర్యాంక్‌కు చేరుకున్నాం. చంద్రుడిపై ప్రయోగాల్లో భారత్ ఘన విజయాలు సాధించింది. రక్షణరంగ ఎగుమతుల్లో గణనీయ వృద్ధి సాధించాం. మన బ్రహ్మోస్ క్షిపణులకు ఇప్పుడు ప్రపంచంలో ఎంతో డిమాండ్ ఉంది. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్లు అత్యధికంగా ఎగుమతి చేసిన దేశం భారత్. శాస్త్ర, సాంకేతిక రంగాలకు మోదీ హయాంలో బ్జడెట్ పెరిగింది. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తున్నాం. కీలక ఖనిజాల విషయంలో ప్రైవేటు సంస్థలకూ అనుమతి ఇస్తున్నాం'అని జితేంద్రసింగ్ తెలిపారు.

# విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేయాలి

**బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి**

**నిమ్మకూరు పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భువనేశ్వరి**

**విజయవాడ,**

విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్దపెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. శుక్రవారం నిమ్మకూరులో పర్యటించిన భువనమ్మ.. గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలన్నారు. తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమోరీ అని.. ఇది తన తాత లక్ష్మయ్య ఊరు



అని తెలిపారు. చిన్నపుడు సెలవులు వస్తే అమ్మ తమను నిమ్మకూరుకు పంపేదని... వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని చెప్పుకొచ్చారు. ఇక్కడ తన సోదరి శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు. సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని తెలిపారు. చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ఎన్నుకున్నారన్నారు. ఇంటింటికి రూ.15 వేలు ఇస్తామన్నారని.. 54 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇస్తున్నారని.. ఇందుకోసం రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేస్తున్నామన్నారు. తమను నమ్మి ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు. ఈరోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్స్‌లో ఉన్న సమస్యలను సీఎం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని భువనేశ్వరి పేర్కొన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.6కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న 30 పడకల ఆస్పత్రికి ఆమె శంకుస్థాపన చేశారు. రూ.3.5 కోట్లతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని భువనేశ్వరి ప్రారంభించారు.



# అంతర్ జ్ఞానమే అందరికీ శ్రీరామరక్ష

**క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితికి చేరుస్తుంది**

**ప్రతి ఒక్కరూ కర్తవ్య నిర్దేశంతో ముందుకు సాగాలి**

**భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్**

**తిరుపతి,**

మనిషిలోని క్షమాగుణమే అతడిని ఉన్నత స్థితిలో నిలుపుతుందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. భౌతిక అంశాల జ్ఞానాన్ని విజ్ఞానమని.. అంతర్ జ్ఞానాన్ని జ్ఞానమని అంటారని వివరించారు. విజ్ఞానంతో మాత్రమే కొట్టుకుపోకూడదని చెప్పారు. భారతీయ విజ్ఞాన సమ్మేళనం లక్ష్యం జ్ఞానమని.. దీనిని ప్రపంచంలోని అందరికీ దగ్గర చేయాల్సి ఉందన్నారు. శుక్రవారం తిరుపతిలోని సంస్కృతి యూనివర్సిటీలో నాలుగు రోజుల పాటు జరగనున్న భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌ను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, సీఎం చంద్రబాబు నాయుడితో కలిసి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రారంభించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్




భగవత్ మాట్లాడుతూ.. మనమంతా ఈ ప్రపంచానికి ఎంతో కొంత రుణపడి ఉన్నామన్నారు. మానసిక సంతృప్తి లేకపోతే ఎంత పొందినా సుఖం కలగదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వయంగా కర్తవ్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని మోహన్ భాగవత్ అన్నారు. విజ్ఞానశాస్త్రం, ధర్మశాస్త్రాల మధ్య వైరుధ్యమేమీ లేదని చెప్పారు. అనుభవంతో ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తామన్నారు. 'సరైన మార్గంలో పయనిస్తే ఏదైనా సాధ్యమని స్వామి వివేకానంద వంటివారు బోధించారు. మార్గం సరైనదైతే లక్ష్యాన్ని కచ్చితంగా చేరగలం. ప్రపంచం వేగంగా ముందు కెళ్తోంది.. పోటీపడాలంటే సాధన అవసరం. విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అలవడాలి. క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది. మానసికంగా సంతృప్తి లేకపోతే ఎంతపొందినా సుఖం కలగదు. మనమంతా ఈ



విశ్వానికి ఎంతోకొంత రుణపడి ఉంటాం' అని మోహన్ భాగవత్ అన్నారు. కొందరిలో ఎంత ఎదిగితే అంత అహంకారం పెరుగుతుందని చెప్పారు. ప్రపంచానికి భారత్ ఎంతో కొంత ఇవ్వాలన్నారు. మనుషులందరికీ సౌఖ్యం, సదుపాయాలు కావాలని చెప్పారు. సుఖమనేది కేవలం భౌతికపరమైనదని ఆయన అభివర్ణించారు. సుఖ దు:ఖాలు తాత్కాలికమైనవన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో అభివృద్ధితోపాటే వినాశనం సైతం వచ్చేసిందంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. శాస్త్ర విజ్ఞానంతోనే మానవాళికి సదుపాయాలు కలుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మనం పొందుతున్న వాటిలో రెండో కోణం కూడా ఉంటుందన్నారు. ఖచ్చితంగా ప్రపంచంలోనే భారత్ గొప్ప దేశం అవుతుందన్నారు. ప్రపంచంలో భారతదేశం ఉన్నత స్థితిలోకి రావడంతోపాటు.. ప్రపంచానికి మన దేశం ఏమి ఇవ్వగలమే అంశంపై దృష్టి పెట్టాలని ప్రజలకు ఆయన సూచించారు. సృష్టిలో ప్రతి ఒక్కరికీ సుఖం కావాలన్నారు. మనిషి సాధించే జ్ఞానంతో సుఖాన్ని సాధించాల్సి ఉందని ఆర్ఎస్ఎస్ చీఫ్ అభిప్రాయ పడ్డారు. ఆహారం, నిద్ర, మైధునం జంతువులకు ఆనందాన్ని ఇస్తాయని.. జంతువు కంటే మనిషి భిన్నమైన వాడని తెలిపారు. ఏ జంతువు ఆత్మహత్య చేసుకోదన్నారు. శరీరము, మనసు, బుద్ధి, ఆత్మ ఉన్నదని తెలిసిన వాడు మనిషని ఆయన తెలిపారు. భౌతిక అవసరాలు తీర్చుకోవడం మాత్రమే వికాసం కాదని ఆయన



అభిప్రాయపడ్డారు. సమాజంలో సుఖంగా ఉన్నవాళ్లు దుఃఖంతో ఉన్నవారంటూ రెండు వర్గాలుగా తయారు కాకూడదని హితవు పలికారు. మనుషులంతా సుఖంగా ఉండాలని కోరుకోవాలని.. అహంకారంతో ఉండకూడదని ఆయన సూచించారు. ఎవరికి ఏ భాష వచ్చొ ఆ భాషను ప్రజలకు అందుబాటులోకి తీసుకుపోవాల్సి ఉందని తెలిపారు. అప్పుడే అందరిలో బుద్ధి వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భారతీయుల డీఎన్ఏలో మాత్రమే ధర్మ దృష్టి ఉందని ఆయన స్పష్టం చేశారు. భారత్ విశ్వ గురువు కావాలని ఆకాంక్షించారు. ఆర్థిక, సామాజిక, ధర్మ జ్ఞానాల్లో సంపూర్ణంగా మనం ప్రపంచానికి శక్తిని..దృష్టిని.. ఇవ్వాల్సి ఉందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తెలిపారు.

# భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ

**రాష్ట్రపతి చేతుల మీదుగా బాల పురస్కార్ స్వీకరణ**

**న్యూఢిల్లీ,**



భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. 14 ఏళ్లకే వరల్డ్ రికార్డ్స్ క్రియేట్ చేస్తున్న ఈ చిచ్చరపిడుగును.. ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ వరించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అతడు శుక్రవారం ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నాడు. క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ అరుదైన గౌరవం లభించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఇటీవల ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ, 84 బంతుల్లో 190 పరుగులతో చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. బిహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్లో సత్తా చాటి.. రంజీల్లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడి (12)గా రికార్డు సాధించాడు. అలానే ఐపీఎల్-2025లో రాజస్తాన్ రాయల్స్ తరఫు వేగవంతమైన సెంచరీ నమోదు చేయడం ద్వారా మరోసారి వార్తల్లో నిలిచాడు. గుజరాత్ టైటాన్స్ వంటి పటిష్ట బౌలింగ్ విభాగం ఉన్న జట్టుపై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి.. ఐపీఎల్ చరిత్రలోనే చిన్న వయసులో ఈ ఘనత సాధించిన భారత తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ప్రస్తుతం భారత అండర్-19 జట్టు తరఫున వైభవ్ ఆడుతున్నాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లలోనూ అండర్-19 వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీలు నమోదు చేశాడు. ఇటీవల అండర్-19 ఆసియా కప్-2025లోనూ, అలానే తాజాగా దేశీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ 2025-26లోనూ వైభవ్ దుమ్మురేపాడు. బుధవారం అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 36 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్.. 84 బంతుల్లో 190 పరుగులు సాధించాడు. తద్వారా లిస్ట్-ఎ క్రికెట్‌లో అత్యంత వేగంగా 150 పరుగుల మార్కు దాటిన బ్యాటర్‌గా వరల్డ్ రికార్డును క్రియేట్ చేశాడు. ఇలా చిన్న వయసులోనే క్రికెట్‌లో సంచలనాలు సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీని.. పిల్లలకు అందించే అత్యున్నత పురస్కారం ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్‌తో భారత ప్రభుత్వం సత్కరించింది. రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న వైభవ్ ఆనందాన్ని వ్యక్తం చేశాడు.




బాల్ పురస్కార్‌ను 5-18 ఏళ్ల మధ్య వయసు గల పిల్లలకు సాహసం, సంస్కృతి, వాతావరణం, నవకల్పనలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, క్రీడలు తదితర విభాగాల్లో అందజేస్తారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# పరస్పర విమర్శలతో ఒరిగేదేమిటి?

**తెలంగాణ రాజకీయాలు గమ్మత్తుగా సాగుతున్నాయి. కెసిఆర్ విమర్శలు, సిఎం రేవంత్ ప్రతి విమర్శలు జుగుప్సాకరంగా ఉన్నాయి. పరస్పర విమర్శలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రెండేళ్లు దాటినా కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతి విచారణలు, చర్యల్లో ఒక్క అడుగు కూడా పడలేదు. విచారణల పేరుతో కాలయాపన తప్ప మరోటి కానరావడం లేదు. ఏతావాతా రాజకీయ నాయకుల అవినీతిని పరస్పరం భరించే ఒప్పందాలు జరిగాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. మొత్తానికి విభజన తరవాత తెలంగాణ దగా పడ్డదన్నది నిజం. అన్నింటికి మించి తెలంగాణ వ్యవహారాలను ప్రజలనుంచి దూరం చేసి మూడు పార్టీలు ఆటలాడుతు న్నాయి. కాంగ్రెస్ మీద బిఆర్ఎస్, బిఆర్ఎస్ మీద కాంగ్రెస్, ఈ రెండింటిపై బిజెపిలు విమర్శలు చేసుకోవడం పరిపటిగా మారింది. ప్రజలకు మంచి చేద్దామన్న ఆలోచన ఒక్కరికీ లేదు. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసి, మళ్లీమళ్లీ అప్పులు చేస్తున్నారు.**

అవసరం లేని ఖర్చులనే ప్రస్తావిస్తున్నారు. రాజకీయంగా తామే బలంగా ఉండాలని, తామే



పాలించాలన్న ఆలోచన తప్ప మరోటి కానరావడం లేదు. కెసిఆర్ హయాంలో జరిగిన అప్పుల గురించి కెసిఆర్ కూడా మాట్లాడడం లేదు. జరిగిన తప్పులు, అప్పులకు ఎవ్వరు కూడా బాధ్యత వహించడం లేదు. ఇదంతా ప్రజల ఖర్మకు వదిలేశారు. ఇకపోతే కెసిఆర్ తనయ ఇప్పుడు స్వతంత్రంగా రాజకీయాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ బహిష్కరించాక ఆమెకు ఇప్పుడి ప్పుడే జ్ఞానోదయం అవుతోంది. పదేళ్ల పాలనా కాలంలో తాను నిమిత్త మాత్రురాలినని అంటున్నారు. అన్నింటికి మంచి ఆమె ఎక్కడికి వెళ్లినా సమస్యలు స్వాగతిస్తున్నాయి. ఆమె ఇవన్నీ చూసి ఆశ్చర్యంతో పాటు క్షమాపణలు చెబుతున్నారు. తనతండ్రి పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణ అన్నది జరగలేదని, గుర్తిస్తున్నందుకు ప్రజలకు కూడా తెలిసి వస్తోంది. పదేళ్ల పాలనో కెసిఆర్ తెలంగాణను ఆగం చేశారని, దోపిడీ చేశారని, ఎక్కడా అభివృద్ధి జరగలేదని కవిత పర్యటనల ద్వారా నిత్యం తెలుసుకుంటున్నాం. ఆనాడు నాకు ఎలాంటి అధికారం లేదని, ఒక్క టీచర్ను కూడాబదిలీ చేయించుకునే అవకాశం రాలేదని వలపోస్తున్నారు. బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆమె ఇప్పుడు ఒక సంచలన నాయకురాలిగా మారారు. అయితే ఆమె ఆరోపణలు, విమర్శలు తండ్రి పార్టీని మరింతగా దెబ్బతీస్తా యన్నది నిజం. అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతాయన్నది కూడా అంతే నిజం. కాళేశ్వరం నుంచి కూకట్పల్లి భూకబ్జాల దాకా తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆమె ఒక సంచలన నాయకురాలిగా మారి పోయారు. బిఆర్ఎస్లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేల భూదందాలు, అక్రమాలపై విరుచుకు పడుతున్న తీరుతో ఆమె ప్రజల్లో మళ్లీ కొంత సానుభూతిని పొందే ప్రయత్నాల్లో సాగుతున్నారు. అయితే లిక్కర్ స్కామ్తో కవిత పొలిటికల్ కెరీర్కు కాస్త ఇబ్బంది ఏర్పడింది. అప్పటికే కేసీఆర్ పదేండ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇలా ఎవరికి వారు స్వార్థ రాజకీయాలకు తెలంగాణను బలి తీసుకున్నారు. అందుకేనేమో ఇప్పుడు కవిత వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. మొదటి నుంచి కూడా పార్టీలో తనకు ప్రాధాన్యమిచ్చేవారు కాదని కవిత చెపుతోంది. ఎంపీగా ఉన్నపుడు తనను నిజామాబాద్కు మాత్రమే పరిమితం చేశారని చెపుతోంది. నేటి కాలంలో వారసత్వాలు లేని రాజకీయాలు నడవడం లేదు. కెసిఆర్ కూడా అందుకు అతీతుడు కాదని నిరూపించుకున్నారు. బీజేపీ, కమ్యూనిస్టులు మాత్రమే ఇందుకు భిన్నంగా ఉంటారు. కిందిస్తాయిలో ఆ పార్టీ నేతల వారసలు కూడా ఇప్పుడిప్పుడు మెల్లగా బయటకు వస్తున్నారు. భారతదేశంలో ఏ పార్టీ వారసత్వ రాజకీయాలకు అతీతం కాదు. కాకపోతే, ఒకే కుటుంబంలో కొడుకు, కూతురు, మేనల్లుడిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకుని వచ్చారు. తన బందు గణాన్ని కూడా తెచ్చి పెట్టుకున్నారు. తన కులం వారికి అగ్ర తాంబూలంఇచ్చారు. ఎక్కడెక్కడో ఉన్న వారిని ముందువరసలో పెట్టారు. ఇలా మొత్తం ఒకే కులం వారు గత పదేళ్లపాటు డామినేషన్ చేశారు. ఇప్పుడు అదే దెబ్బకొట్టింది. అదే అధికారాన్ని దూరం చేసింది. చివరకు కెసిఆర్కు వారసుల నుంచే సమస్యలు ఎదురవుతున్నాయి. కేసీఆర్ అడ్డదిడ్డంగా సంపాదించినర సంపదలో వాటా వివాదం కారణంగానే కవితను బయటకు పంపారని అంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి అయితే పదేపదే ఇదే చెబుతున్నారు. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి తమ పార్టీవారే తనను కావాలని ఓడించారని ఇప్పుడు కవిత చెపుతోంది. మంచి వక్తగా పేరున్న కవిత బాగా సంపాదించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తనకేమీ తెలియదని ఇప్పుడు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆమెను దగ్గరగా చూసిన వారు మాత్రం నిజమేమిటో తెలుసుకోగలరు. లిక్కర్ కేసు ద్వారా ప్రతిష్ట దెబ్బతిన్నదన్నది నిజం. తిరిగి పరువు కాపాడుకోవాలనే ఆరాటం కవితలో బాగా కనిపిస్తోంది. అందుకే జాగృతి జనంబాట పట్టారు. రాజకీయాల్లో అపవాదుకు గురైనపుడు, కుటుంబం దూరం పెడుతున్నపుడు, తనకు మిగిలింది రాజకీయ మార్గమే అని కవిత భావించి ఉంటుంది. ఆమె చేపట్టిన తిరుగుబాటు రాజకీయం తండ్రి పార్టీని దెబ్తీస్తుందని తెలిసినా , తన రాజకీయ ఎజెండా కోసం ఆమె దేనినీ లెక్క చేయడం లేదని కనిపిస్తోంది. కాళేశ్వరంలో జరిగిన అవినీతికి హరీశ్రావే కారణంగా ఆమె చేసిన విమర్శలు సంచలనంగా మారాయి. ఎవ్వరినీ వదలకుండా అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. తాను మాత్రం కడిగిన ముత్యం అని చెప్పుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. కెసిఆర్ కూతురుగా రాజకీయాల్లోకి వచ్చిన కవిత ఇప్పుడు తనకుతానుగా రాజకీయంగా నిలదొక్కుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఆమె ఏమేరకు విజయం సాధిస్తారన్న చూడాలి. అయితే తెలంగాణ వేదికగా రాజకీయ పార్టీలు విన్యాసం చేస్తున్నాయి. తెలంగాణ విడివడ్డ తరవాత కూడా పెద్దగా ఆశించిన ప్రయోజనం మాత్రం నెరవేరలేదు. రాజకీయాలు వారి సౌలభ్యం కోసం మారాయి. ప్రజలు మాత్రం పావులుగా మారారు. ఈ తరహా రాజకీయాలను దూరం చేయాలంటే ప్రజలు చైతన్యం కావాలి. దగుల్బాజీ రాజకీయాలను దునుమాడాలి.

## సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**ఇప్పటికే 28లక్షల34 వేల మెట్రిక్ టన్నులు పూర్తి**

**మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

**విజయవాడ,**

రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## అమరజీవి జలధార ఆదర్శప్రాయం

**ఇంటింటికీ మంచినీటి కల సాకారం**

**ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ అభినందన**

**అమరావతి,**

'అమరజీవి జలధార'పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. ఇంటింటికీ కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేశారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్కు శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు పవన్ కళ్యాణ్ చేసిన భగీరథ ప్రయత్నం ఫలించిందని కొనియాడారు. 'అమరజీవి జలధార' పథకానికి శ్రీకారం చుట్టి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తున్న పవన్ కళ్యాణ్కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మంగళగిరిలో కృపాసమాజం వారి కృపాప్రాంగణం పున:ప్రతిష్ఠ ఆరాధన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో లోకేశ్ మాట్లాడారు. నాడు, నేడు, ఎప్పుడూ మంగళగిరి ప్రజల సేవలో అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. అందరం కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్యానించారు. పరీక్ష పెట్టే దేవుడు.. వాటిని జయించే శక్తి కూడా ఇస్తారని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## బంగ్లాలో హిందువులపై నరమేధం

**ఈ ఘటనలపై మౌనం వహించరాదు**

**ఎక్స్ వేదికగా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆందోళన**

**విశాఖపట్నం,**

బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులపై భారతదేశం అంతటా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటనలు మానవ హక్కుల ఉల్లంఘనగా భావిస్తూ వివిధ వర్గాలు గట్టిగా నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజల నుంచి రాజకీయ నాయకుల వరకు పలువురు ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నారు. హిందువులపై జరుగుతున్న హింసను అరికట్టాలని, బాధితులకు రక్షణ కల్పించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్లో జరుగుతున్న ఘటనలను తప్పుబట్టారు. అక్కడ హిందువులపై జరుగుతున్న దాడులను 'నరమేధం'గా అభివర్ణిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్లో జరుగుతున్న నరమేధంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్లో ప్రస్తుతం హిందువుల మీద జరుగుతున్న దాడులు నరమేధాన్ని ఖండించని వారు భారతీయులేనా? అని ప్రశ్నించారు. ఈ దాడులపై ఖండించని వారికి రాజకీయ పార్టీలకు భారతదేశంలో ఉండే నైతిక హక్కు ఉందా? అని నిలదీశారు. వీటిని ఖండించలేని వారిని మనమే దేశం నుంచి బహిష్కరిస్తామని విజయసాయిరెడ్డి హెచ్చరించారు. మొత్తంగా బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడుల అంశం భారత దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటనలపై మౌనం వహించడం దేశానికి, మానవత్వానికి ద్రోహమని విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో భావోద్వేగాలను రేకెత్తిస్తున్నాయి.

## ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్లో ప్రజలు భాగం కావాలి

**స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా**

**ఒంగోలు**

ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సూచించారు. శనివారం పొన్నలూరులో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి. రాజబాబు పాల్గొన్నారు. గ్రామంలో రూ.65 లక్షల విలువైన రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని నిర్మించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేందుకు ఏపీ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

## ఏనుగుల గుంపును ఢీకొన్న రాజధాని

**పట్టాలు తప్పిన 5 బోగీలు.. ప్రయాణికులు సురక్షితం**

**గౌహతి,**

:అస్సాంలో శనివారం తెల్లవారు జామున రైలు ప్రమాదం చోటు చేసుకుంది. సైరాంగ్ నుంచి ఢిల్లీ నుంచి బయల్దేరిన రాజధాని ఎక్స్ప్రెస్ ఏనుగుల గుంపును ఢీ కొట్టింది. ఈ ఘటనలో 8 ఏనుగులు మృతిచెందగా.. మరోకటి తీవ్రంగా గాయపడింది. ప్రమాదం ధాటికి రైలులోని 5 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ప్రయాణికులెవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని నార్త్ఈస్ట్ ఫ్రంటియర్ రైల్వే తెలిపింది. రైల్వే, అటవీశాఖ అధికారులు ఘటనాస్థలానికి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం కారణంగా ఈ మార్గంలోని రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. పలు రైళ్లను దారి మళ్లించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై రైల్వే అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యం

**తాళ్లపాలెంలో ముస్తాబుకు చంద్రబాబు శ్రీకారం**

**అనకాపల్లి,**

పిల్లల బంగారు భవిష్యత్తుకు తనది బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. అక్కడి గురుకుల పాఠశాలలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో శనివారం ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశు భ్రత పట్ల అవగాహన పెంచేలా దీన్ని చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. మరోవైపు చంద్రబాబు తాళ్లపాలెంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాలినడకన వెళ్లి గ్రామంలో స్వచ్ఛత పనులను పరిశీలించారు. అంతకు ముందు తాళ్లపాలెం వచ్చిన చంద్రబాబుకు తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద ఆయనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు స్వాగతం పలికారు. తాళ్లపాలెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు చేరుకున్న సీఎం.. అక్కడి విద్యార్థినులతో మాటామంతి నిర్వహించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ముస్తాబు కార్నర్ను పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా కలెక్టర్ ఒక మంచి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా కొత్త విధానం తెచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్, అలాగే మంత్రులు మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్ బాధ్యత తనది అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక విద్యార్థినిలతో మాటామంతిలో భాగంగా సీఎం ముందు విద్యార్థిని గుణ శ్రీవల్లి మాట్లాడింది. ముస్తాబు కార్యక్రమం చాలా మంచి కార్యక్రమని. పరిశుభ్రత పెంపోందించే కార్యక్రమమని పేర్కొంది. సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ కావాలని ఉందని ఈ సందర్భంగా శ్రీవల్లి తన గోల్ను సీఎం ముందు తెలియజేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ముస్తాబు కార్యక్రమం నేటి నుంచే అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కూడా దీనిని అమలు చేసేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

## నకిలీ మద్యం కేసు

**జోగి బ్రదర్స్కు దక్కని ఊరట**

**అమరావతి,**

నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్స్కు ఊరట లభించలేదు. అద్దేపల్లి బ్రదర్స్, జోగి బ్రదర్స్ బెయిల్ పిటిషన్లను ఎక్సైజ్ కోర్టు గురువారం డిస్మిస్ చేసింది. ఈ కేసులో ఏడుగురు నిందితులు.. బాదల్ దాస్ (ఎ7), ప్రదీప్ దాస్ ( ఎ8), కళ్యాణ్ ( ఎ12), రవి (ఎ4), శ్రీనివాస్ తిరుమలశెట్టి (ఎ13), శ్రీనివాస్ రెడ్డి (ఎ11), సతీష్ (ఎ17) లకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి శ్రీరాములు, అద్దేపల్లి జనార్దన్ రావు (ఎ1)తోపాటు ఆయన సోదరుడు అద్దేపల్లి జగన్మోహన్ రావు (ఎ2)తోపాటు ఈ కేసులో ప్రమేయం ఉన్న నిందితులు నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. బెయిల్ కోసం వీరు ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై గురువారం విచారణ జరిపిన కోర్టు ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఈ నలుగురికి తప్పించి.. మిగిలిన ఏడుగురికి బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. జగన్ ప్రభుత్వ హయాంలో ఈ నకిలీ మద్యం కేసులో అద్దేపల్లి బ్రదర్స్కు జోగి బ్రదర్స్ అండగా ఉండి ప్రోత్సహించినట్లు కోర్టుకు ఆధారాలను ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇప్పటికే అందజేశారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ కోర్టు ఈ నలుగురి బెయిల్ పిటిషన్ను డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నలుగురికి ఈ రోజుతో రిమాండ్ ముగియనుంది. దాంతో వర్చువల్గా న్యాయమూర్తి ముందు పోలీసులు వీరిని హాజరుపరిచారు. డిసెంబర్ 31వ తేదీ వరకు వారి రిమాండ్ను పొడిగిస్తూ.. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు. అయితే తమను నెల్లూరు కోర్టు నుంచి విజయవాడ కోర్టుకు మార్చాలంటూ వీరు కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మధ్యాహ్నం విచారిస్తామని ఎక్సైజ్ కోర్టు స్పష్టం చేసింది. ఈ పిటిషన్పై విచారణ జరిపి కోర్టు తన నిర్ణయాన్ని వెలువరించే అవకాశం ఉంది.

## అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం

**58 అడుగుల విగ్రహం ఏర్పాటు**

**సంస్మరణ సభలో సిఎం చంద్రబాబు**

**విజయవాడ,**

రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అందులో 58 అడుగుల ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్థంతి సందర్భంగా సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు పోరాడారని తెలిపారు. ఆయన ఆత్మార్పణంతో రాష్ట్రం రగిలిపోయిందని గుర్తు చేశారు.తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి కోసం జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు పోరాటం చేశారన్నారు. తన పోరాటంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1952లో మద్రాస్లోని బలుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారు.58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి చనిపోయారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారు. ఆయన మృతితో తెలుగు తమ్ముళ్లు బయటకు వచ్చి పోరాడారు. దీంతో తెలుగువాళ్లకు ప్రత్యేక రాష్ట్రం ఇస్తామని అప్పటి ప్రధాని ప్రకటించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన రోజును స్మరించుకుంటున్నాం. త్యాగం చేసిన వ్యక్తి కుటుంబ సభ్యులను గౌరవించుకోవడం మన సంప్రదాయం. అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేస్తున్నాం. దీని కోసం 6.8 ఎకరాలు కేటాయించాం. 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచిన భవనాన్ని స్మారక కేంద్రంగా మారుస్తాం. పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు.. తెలుగు ప్రజల ఆస్తి అని చంద్రబాబు అన్నారు.ఇదిలావుంటే అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీఎం స్పందిస్తూ.. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దృఢ నిశ్చయంతో పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ప్రాణాలను కూడా లెక్క చేయకుండా ప్రత్యేక రాష్ట్రం పోరాడారని అన్నారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు అని సీఎం తెలిపారు. ఆ మహనీయుడు ప్రాణ త్యాగ ఫలమే ఈ రోజు మనకున్న భాషాప్రయుక్త రాష్ట్రాలని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.

## కన్హా శాంతివనం సందర్శించిన చంద్రబాబు

**రెయిన్ ఫారెస్ట్..వృక్షశాస్త్ర పరిశోధనలపై ప్రశంసలు**

**రంగారెడ్డి**

ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం హైదరాబాద్ శివారులోని కన్హా శాంతి వన ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కన్హా శాంతి వనం నిర్వాహకులు, శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీతో సమావేశమయ్యారు. శాంతివనంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం ఉంది. అలాగే వెల్నెస్ సెంటర్, యోగా చేసుకునేందుకు సౌకర్యం, హార్ట్ఫుల్నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియం వంటివి ఉన్నాయి. వీటిని దాజీతో కలిసి సీఎం చంద్రబాబు సందర్శించారు. కన్హా శాంతి వనం స్వర్గాన్ని తలపించేలా ఉందని, పర్యావరణాన్ని కాపాడుతూ శాంతి వనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతమని వ్యాఖ్యానించారు. రేపటి తరం నాయకులను తీర్చిదిద్దేలా హార్ట్ఫుల్నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ నడుపుతున్నారని సీఎం ప్రశంసించారు. అలాగే శాంతివనంలో జరుగుతోన్న శాస్త్రీయ, వృక్షశాస్త్ర పరిశోధనల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శాంతి వనంలో చేపడుతున్న జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షిస్తూ సీఎం చంద్రబాబు రెయిన్ఫారెస్ట్ను సందర్శించారు. రెయిన్ ఫారెస్ట్ రూపకల్పన, దానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సీఎంకు దాజీ వివరించారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# ఆట



## సెంచరీలతో దుమ్ము దులిపిన కోహ్లీ, రోహిత్ శర్మ

భారత దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తొలి రోజే టీమ్ ఇండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తమ బ్యాట్‌లతో మైదానంలో పరుగుల వరద పారించారు. ఒకవైపు విరాట్ కోహ్లీ అంతర్జాతీయ స్థాయి మైలురాయిని అధిగమించగా, మరోవైపు రోహిత్ శర్మ తన ట్రేడ్ మార్క్ ఇన్నింగ్స్‌తో అభిమానులను ఉర్రూతలూగించారు.ఢిల్లీ తరఫున బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ ఆంధ్రప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో కేవలం ఒక్క పరుగు తీయడం ద్వారా విరాట్ లిస్ట్-ఎ క్రికెట్‌లో 16,000 పరుగుల చారిత్రక రికార్డు మైలురాయిని చేరుకున్నారు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయ బ్యాట్స్‌మన్‌గా విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లీ కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లీ కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లీ.




## ఇషాన్ కిషన్ కేవలం 33 బంతుల్లో సెంచరీ

విజయ్ హజారే ట్రోఫీలో బుధవారం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లో సెంచరీ చేసి కొత్త రికార్డు సృష్టించాడు, కానీ కొన్ని గంటల్లోనే జార?ండ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ వైభవ్ రికార్డును బద్దలు కొట్టాడు. ఇషాన్ కిషన్ కేవలం 33 బంతుల్లో సెంచరీ చేసి తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. ఇషాన్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో సెంచరీ సాధించాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, విజయ్ హజారేలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు వీరిద్దరి పేరిట లేదు. బిహార్ కెప్టెన్ సకిబుల్ ఘనీ కేవలం 32 బంతుల్లో సెంచరీ సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు సకిబుల్ ఘనీ పేరిట నమోదైంది. ఇషాన్ కిషన్ విధ్వంసకర ఇన్నింగ్స్ సోషల్ మీడియాలో బాగా చర్చనీయాంశమైంది. 27 ఏళ్ల ఇషాన్ కిషన్ కేవలం 39 బంతుల్లో 125 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుంచి 7 ఫోర్లు, 14 సిక్సులు వచ్చాయి. కర్ణాటకపై ఇషాన్ స్ట్రైక్ రేట్ 300 కంటే ఎక్కువగా ఉంది. దీంతో అభిమానులు ఈ బ్యాట్స్‌మెన్‌ను 2026 టీ20 ప్రపంచ కప్ కోసం టీమ్ ఇండియాలో ఎంపిక చేయాలని సంతోషిస్తున్నారు. బిహార్ తరపున వైభవ్ సూర్యవంశీ 84 బంతుల్లో 190 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి 16 ఫోర్లు, 15 సిక్సులు వచ్చాయి. బిహార్ కెప్టెన్ సకిబుల్ ఘనీ 40 బంతుల్లో 128 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతను 10 ఫోర్లు, 12 సిక్సులు కొట్టాడు. వీరిద్దరితో పాటు ఆయుష్ లోహరుకా 56 బంతుల్లో 116 పరుగులు చేశాడు. ఈ ముగ్గురి సెంచరీల సహాయంతో బీహార్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 574 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని గెలిపించిన ఇషాన్ కిషన్ విజయ్ హజారే ట్రోఫీలో మిడిల్ ఆర్డర్‌లో ఆడాడు. ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఇషాన్ కేవలం 39 బంతుల్లో 125 పరుగులు చేశాడు. ఇషాన్ అద్భుతమైన ఇన్నింగ్స్ సహాయంతో జార?ండ్ 50 ఓవర్లలో 412 పరుగుల భారీ స్కోరు సాధించింది.

## కోహ్లీ 16 వేల పరుగుల మైలురాయి

భారతదేశ దేశీయ వన్డే టోర్నమెంట్ అయిన విజయ్ హజారే ట్రోఫీలో ఈసారి చాలా మంది సూపర్ స్టార్ ఆటగాళ్లు ఆడుతున్నారు. బుధవారం నుంచే ఈ దేశీయ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఢిల్లీ జట్టులో సభ్యుడు. ఇక హిట్ మ్యాన్‌గా పేరుగాంచిన రోహిత్ శర్మ ముంబై తరపున ఆడుతున్నాడు. విరాట్ కోహ్లీ ఢిల్లీ తరపున ఆడుతూ 83 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఛేజ్ మాస్టర్ ఆంధ్రతో జరిగిన మ్యాచ్ లో 299 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ 9 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో సెంచరీ పూర్తి చేశాడు. ఇక ముంబై తరపున సిక్కింతో జరిగిన మ్యాచ్ లో 237 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ రోహిత్ శర్మ 71 బంతుల్లో సెంచరీ సాధించాడు. రోహిత్ కేవలం 94 బంతుల్లో 155 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడాడు. హిట్ మ్యాన్ బ్యాట్ నుంచి 18 ఫోర్లు, 9 సిక్సర్లు వచ్చాయి. విరాట్ కోహ్లీ 101 బంతుల్లో 131 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. అతను 14 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టాడు. ఇంకా ఢిల్లీకి గెలవడానికి 25 పరుగులు కావాల్సిన టైంలో విరాట్ అవుట్ అయ్యాడు. అతని వికెట్‌ను సత్యనారాయణరాజు తీశాడు. ఆ జట్టులో ఆడుతున్న నితీష్ రాణా ఫిఫ్టీ కొట్టాడు. ఇక రోహిత్ శర్మ జట్టు మ్యాచ్ గెలిచింది. రోహిత్ 155 పరుగులు చేసి క్యాచ్ అవుట్ అయ్యాడు. రోహిత్ కేవలం 61 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. రోహిత్ శర్మ తన సెంచరీ ఇన్నింగ్స్‌లో 8 సిక్సర్లు, 9 ఫోర్లు కొట్టాడు. జైపూర్‌లో జరుగుతున్న ముంబై వర్సెస్ సిక్కిం మ్యాచ్ ను చూడటానికి రోహిత్ శర్మ కోసం చాలా మంది ప్రేక్షకులు తరలివచ్చారు. ఢిల్లీ తరపున కేవలం ఒక పరుగు చేయడంతోనే విరాట్ కోహ్లీ లిస్ట్ ఏ క్రికెట్ లో 16 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు.





## సందిగ్ధంలో పడిన యష్ దయాళ్ భవిష్యత్తు

ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించి, ఆ తర్వాత 2026 సీజన్ కోసం రూ. 11 కోట్లకు పైగా భారీ ధరతో రిటైన్ అయిన యష్ దయాళ్ ఇప్పుడు తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. జైపూర్‌లోని ఒక మైనర్ బాలిక చేసిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో, బెయిల్ కోసం యష్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. జైపూర్ పోక్సో కోర్టు అతని పిటిషన్‌ను కొట్టివేయడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో సంచలనంగా మారింది. రాజస్థాన్‌కు చెందిన ఒక 17 ఏళ్ల బాలిక యష్ దయాళ్‌పై తీవ్ర ఆరోపణలు చేసింది. క్రికెట్ కెరీర్‌లో సహాయం చేస్తానని నమ్మించి, ఎమోషనల్‌గా బ్లాక్‌మెయిల్ చేస్తూ గత రెండేళ్లుగా తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. యష్ దయాళ్‌పై ఇది రెండో కేసు. ఇప్పటికే ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఒక మహిళను పెళ్లి పేరుతో మోసం చేశాడనే ఆరోపణలపై ఇందిరాపురం పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 69 కింద కేసు నమోదైంది. జైపూర్ కేసులో బాధితురాలు మైనర్ కావడంతో పోలీసులు అత్యంత కఠినమైన పోక్సో చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. జైపూర్ కోర్టులో విచారణ సందర్భంగా యష్ దయాళ్ తరపు న్యాయవాదులు.. ఇది తప్పుడు కేసు అని, కక్షపూరితంగానే పెట్టారని వాదించారు. అయితే, ప్రాథమిక ఆధారాలను పరిశీలించిన ధర్మాసనం, బాధితురాలు మైనర్ కావడంతో ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. అంతకుముందు రాజస్థాన్ హైకోర్టు కూడా అతనికి స్టే ఇవ్వడానికి నిరాకరించిన సంగతి తెలిసిందే.యష్ దయాళ్‌పై ఇన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ, ఆర్‌సీబీ యాజమాన్యం అతన్ని రిటైన్ చేసుకోవడంపై సోషల్ మీడియాలో భారీ ఎత్తున విమర్శలు వస్తున్నాయి. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న ఆటగాడిని జట్టులో ఉంచుకోవడంపై అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ పోలీసులు అరెస్ట్ చేస్తే లేదా విచారణ వేగవంతమైతే, ఐపీఎల్ 2026 నుంచి యష్ దయాళ్‌ను తప్పించే అవకాశం ఉంది.



# ప్రపంచంలో సందర్శించాల్సిన 25 అత్యుత్తమ ప్రదేశాలు ఇవే!

పర్యటనలే మనిషిని పరిపూర్ణుడిని చేస్తాయి. 'ఓ ఏడాది గడిచిపోయే సరికి ఇంతకుముందు చూడని ప్రదేశానికి వెళ్లిరావాలి' అంటారు బౌద్ధ గురువు దలైలామా. ఇంటినుంచి అడుగు బయట పెట్టకపోతే మాత్రం ఉన్నచోటనే ఉండిపోతాం. అదే కొత్త ప్రదేశాలను చుట్టేసి వస్తే కొత్త అనుభూతులు, సరికొత్త అనుభవాలు పోగేసుకుంటాం. మనసు విశాలమవుతుంది. ఇలాంటి దర్శనీయ స్థలాలు ప్రపంచంలో చాలానే ఉంటాయి. వాటిలోంచి ఈ ఏడాది సందర్శించాల్సిన 25 అత్యుత్తమ ప్రదేశాలను సిఫారసు చేస్తున్నారు పర్యాటక నిపుణులు. మనం ఎంచుకునే చోటును బట్టి, మన జీవనశైలిని బట్టి వ్యయాలు మారుతూ ఉంటాయి. శ్రీలంక రాజధాని కొలంబో సమీపంలోని సముద్రతీర నగరం నెగొంబో. బండారనాయకే అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లోనే ఉంటుంది. సముద్రపు కయ్య (లగూన్)ను అనుసరించుకుని ఉన్న నెగొంబో శ్రీలంకలో పురాతనమైన చేపల పరిశ్రమకు నెలవైన నగరం. ఇక్కడి బీచ్ ప్రశాంతంగా ఉంటుంది.

సముద్రం మీద మత్స్యకారులు చేపల్ని వేటాడే దృశ్యాలు కట్టిపడేస్తాయి. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో సముద్రంలో మునిగిపోయిన బ్రిటిష్ సరుకు రవాణా విమానాన్ని చూడటానికి డైవింగ్ సదుపాయం ఉంటుంది. తీర ప్రాంతంలో మడ అడవులు ప్రత్యేక ఆకర్షణ. వీటిని చూడటానికి పడవ సదుపాయం ఉంది. అలా వెళ్తూ వెళ్తూ నీటి ఉడుములు, వలస పక్షులను చూసి పరవశించిపోవచ్చు. ఇక్కడికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మున్నేశ్వరం దేవాలయం, స్థానికంగా ఉండే చేపల మార్కెట్ కూడా దర్శనీయమే. ఇక్కడి పెద్దపెద్ద హోటళ్లు విండ్ సర్ఫింగ్, సెయిలింగ్, స్కీయింగ్ సదుపాయాలు కూడా కల్పిస్తుండటం విశేషం.

## కోహ్ కేర్, కాంబోడియా

కాంబోడియా దేశంలోని పవిత్ర నగరం. నాలుగున్నర చదరపు మైళ్ల విస్తీర్ణంలో నెలకొన్న దేవాలయాల సముదాయమే కోహ్ కేర్. ప్రసాత్ థామ్ అనే ఏడంతస్తుల పిరమిడ్ ఇక్కడి ప్రసిద్ధ నిర్మాణం. రకరకాల శిల్పాలు, రాతి చెక్కడాలు, కొలనులు, పురాతన నిర్మాణాలతో పెనవేసుకుని భారీగా పెరిగిపోయిన చెట్లు ప్రధాన ఆకర్షణ. దగ్గరి విమానాశ్రయం సియెమ్ రీప్.

## ముస్తాంగ్, నేపాల్

నేపాల్ హిమాలయ దేశంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి ముస్తాంగ్ ప్రాంతం చూపు తిప్పుకోనివ్వని అన్నపూర్ణ, ధవళగిరి హిమగిరులు, పర్వతాల మధ్య మలుపులు తిరుగుతూ లోయల్లో హొయలొలికే నదులు, మంచుకొండల నుంచి నెమ్మదిగా జాలువారుతున్న హిమనదాలు, ఎత్తుపల్లాలతో కూడుకున్న లోయలు, జడలబర్రెలు, గొర్రెలతో ముస్తాంగ్ ప్రాంతం చూడముచ్చటగా ఉంటుంది. మనదేశానికి పొరుగునే ఉండే నేపాల్‌లో పర్యటన సులభమే.

## అల్మాటీ, కజక్‌స్తాన్

మధ్య ఆసియా దేశం కజక్‌స్తాన్‌లో అతిపెద్ద నగరం. పురాతనమైన సిల్క్‌రోడ్‌లో వెలసిన అల్మాటీ కజక్‌స్తాన్‌లో అత్యంత అందమైన నగరం. ట్రాన్స్ ఇలి ఆల్టాయ్ పర్వతాల నేపథ్యంతో ఉండే అల్మాటీ మంచి ప్రణాళికతో, దారికి రెండువైపులా చెట్లతో కూడిన రోడ్లు, లెక్కలేనన్ని పార్కులు, తోటలతో సందర్శకులకు మధురానుభూతులను అందిస్తుంది. ఇక్కడి అసెన్షన్ కేథడ్రెల్ ప్రపంచంలోనే రెండో అత్యంత ఎత్తయిన కొయ్య కట్టడం. దీన్ని 1907లో నిర్మించారు.

## డొమినికా

కరీబియన్ దీవుల్లో కొలువైన 750 చదరపు కిలోమీటర్ల దేశం డొమినికా. అగ్నిపర్వతాలు, ఉష్ణమండల వర్షారణ్యాలు, అంతెత్తునుంచి జాలువారే జలపాతాలు ఇక్కడి ఆకర్షణ. అందుకే దీన్ని 'ప్రకృతి ద్వీపం' (నేచర్ ఐలాండ్) అని పిలుచుకుంటారు. దట్టమైన అడవులు, అందమైన రోజో లోయ, దాదాపు 200 అడుగుల వెడల్పుతో.. పొగలుకక్కుతూ మరిగే నీటి సరస్సు సందర్శనీయ స్థలాలు.


## మసా అండ్ కరారా, ఇటలీ

కళా ప్రేమికులకు స్వర్గధామం ఇటలీలోని మసా అండ్ కరారా ప్రావిన్స్. మన హిమాలయాలను తలపించే అపువన్ ఆల్ప్స్ పర్వతాలు ఇక్కడ ప్రధాన ఆకర్షణ. ప్రపంచ ప్రసిద్ధ పాలరాతి గనులు ఇక్కడే ఉన్నాయి. మైఖేలాంజిలో రూపొందించిన సుప్రసిద్ధ శిల్పం డేవిడ్ ఇక్కడి పాలరాతితో తీర్చిదిద్దిందే. రోడ్డు వారగా శిల్పుల ఉలి సవ్వళ్లు వినిపించడం మసా అండ్ కరారా విలక్షణత. ఆల్ప్స్ పర్వతాలకు తోడు మధ్యధరా సముద్రతీర బీచ్‌లు, భారీతనం ఉట్టిపడే క్రైస్తవ కేథడ్రెల్‌లు, మధ్యయుగాల ఐరోపా చరిత్రను గుర్తుకుతెచ్చే కోటలకు మసా అండ్ కరారా పెట్టింది పేరు.

## లద్దాక్, భారత్

హిమాచల్‌ప్రదేశ్‌లోని రోహతాంగ్ కనుమ మీదుగా అటల్ టన్నెల్ గుండా సాగిపోతే కేంద్రపాలిత ప్రాంతం లద్దాక్ చేరుకుంటాం. ఆకాశాన్ని అందుకునే హిమాలయాలు, పాతాళాన్ని తాకే పర్వత లోయలు, సింధు, ష్యోక్ నదుల ఒయ్యారపు మలుపులు, బౌద్ధ మఠాలు, జడలబర్రెలు, కొండగొర్రెలు, నల్లమెడ కొంగలు, స్వచ్ఛమైన సరస్సులు లద్దాక్ ఆకర్షణలు. ఇక్కడి పెద్ద పట్టణమైన లేహ్‌లో మార్కెట్లు, మ్యూజియంలు, తొమ్మిది అంతస్తుల రాజభవనం చూడదగిన ప్రదేశాలు.





## బ్రెసీలియా, బ్రెజిల్

దక్షిణ అమెరికా ఖండంలో పెద్దదేశం బ్రెజిల్ రాజధాని నగరం బ్రెసీలియా. ప్రణాళికా బద్ధంగా నిర్మించిన ఈ నగరం అధునాతనమైన తెల్లటి భవంతులకు తార్కాణం. బ్రెజిల్ దేశపు అధ్యక్షుడి నివాసం పలాసియో డ అల్వొరడా కొత్త రూపాన్ని సంతరించుకుని ఈ ఏడాది మళ్లీ ప్రారంభం కానుంది. ఆధునిక నగర ప్రణాళికకు నమూనాగా నిలిచే బ్రెసీలియా నగరానికి యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలాల జాబితాలో చోటు దక్కింది.

## యమగూచి, జపాన్

స్వచ్ఛమైన ఉద్యానవనాలు, ఐదు అంతస్తుల రూరికోజీ ఆలయ పగోడాకు ప్రసిద్ధి చెందిన నగరం యమగూచి. వందల ఏండ్ల చరిత్ర కలిగిన బౌద్ధ మందిరం రూరికోజి పగోడాను జపాన్ జాతీయ సంపదల్లో ఒకటిగా పరిగణిస్తారు. ఇక నగరంలోని మలుపులు మలుపుల వీధులు యుద్ధ వ్యూహాన్ని అనుభూతికి తెస్తాయి.

## న్యూజిలాండ్

దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఆస్ట్రేలియాకు దగ్గరగా ఉన్న దేశం న్యూజిలాండ్. ఉత్తర, దక్షిణ న్యూజిలాండ్ ప్రధాన దీవులు కాగా,



చిన్నచిన్న దీవులు అనేకం ఉన్నాయి. క్రియాశీల అగ్నిపర్వతాలు, చూపు తిప్పుకోనివ్వని గుహలు, హిమనదాలతో ఏర్పడిన లోతైన సరస్సులు, అందమైన లోయలు, పొడవైన బీచ్‌లు, మంచుతో కప్పి ఉండే ఎత్తయిన పర్వతాలకు నిలయం ఈ దేశం. కివీ పక్షులు మరో ఆకర్షణ. న్యూజిలాండ్‌ను రోడ్డు ద్వారా వెళ్తూ చూడాలని పర్యాటకులు కోరుకుంటారు. కానీ రైలులో చుట్టేయడం గొప్ప అనుభూతిని ఇస్తుంది. ఇలా న్యూజిలాండ్‌ను తిరగడానికి 17 రోజులు పడుతుంది.

మావుయి, అమెరికా

అమెరికాకు చెందిన హవాయి దీవుల్లో భాగమే ఈ మావుయి ద్వీపం. పసిఫిక్ మహాసముద్రం ఓ వైపు.. కాలుష్యం జాడలు లేని స్వచ్ఛమైన బీచ్‌లు, కొబ్బరిచెట్లు, ఎత్తయిన పర్వతాలతో కూడిన 700 చదరపు కిలోమీటర్ల ద్వీపం ఇది. హాలియాకలా నేషనల్ పార్క్ ప్రత్యేక ఆకర్షణ. ఇక కామావుల్ స్టేట్ బీచ్‌లో ముఖానికి స్నార్కెల్ పెట్టుకొని సముద్ర గర్భాన్ని చూస్తూ ఈదులాడొచ్చు. బీచ్‌లో సేదదీరుతూ సముద్ర తాబేళ్లను చూస్తూ అవ్యక్తమైన ఆనందానుభూతికి లోనుకావొచ్చు.

## మోనార్క్ బటర్‌ఫ్లై బయోస్పియర్ రిజర్వ్, మెక్సికో

ఉత్తర అమెరికా దేశం మెక్సికోలో సుమారు 1,40,000 ఎకరాల్లో విస్తరించిన అటవీ ప్రాంతం.. మోనార్క్ బటర్‌ఫ్లై బయోస్పియర్ రిజర్వ్. శిశిరం వచ్చిందంటే సరి.. బహుదూరాల నుంచి వలసవచ్చిన కోట్లాది మోనార్క్ జాతి సీతాకోకచిలుకలు ఈ పార్కులో సందడిచేస్తాయి. ఈ వలస కాలంలోనే సీతాకోకచిలుకలు నాలుగు తరాలు పుట్టి మరణిస్తాయట. యునెస్కో వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన ఈ బయోస్పియర్ రిజర్వ్ మెక్సికో నగరానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.

## తెస్సాలోనికి, గ్రీస్

గ్రీస్ దేశంలో ఏజియన్ సముద్ర తీరంలో ఉన్న ఈ నగరం పర్యాటక ప్రియులు అత్యధికంగా తరలివచ్చే ప్రదేశాల్లో ఒకటిగా ప్రసిద్ధిచెందింది. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దంలో 'గ్రీకువీరుడు' అలెగ్జాండర్ ద గ్రేట్ సోదరి తెస్సాలోనికె పేరుమీదుగా ఆమె భర్త కసాండర్ ఆఫ్ మాసిడోన్ స్థాపించాడు. ప్రాచీన గ్రీకుల కాలపు కట్టడాలు, బైజాంటైన్ సామ్రాజ్యం మొజాయిక్ చిత్రాలు, ఒట్టోమాన్ తురుష్కుల కాలపు కట్టడాలతో ప్రాచీన, మధ్యయుగ, ఆధునిక లక్షణాలతో అలరారుతున్న నగరం తెస్సాలోనికి.

## సింగపూర్

ఆసియా ఖండానికి చెందిన నగర దేశం సింగపూర్ నిజంగానే పర్యాటకుల స్వర్గధామం. హిందూ మహాసముద్రం, పసిఫిక్ మహాసముద్రాలను కలిపే మలక్కా జలసంధి ప్రాంతంలో భూమధ్య రేఖ సమీపంలో నెలకొన్న సింగపూర్‌లో%౮% మెరీనా బే బీచ్ ఇసుకతిన్నెలు, కళ్లు చెదరగొట్టే ఉద్యానవనాలు, కోలాహలంగా ఉండే ఆర్చర్డ్ రోడ్, మండాయ్ అభయారణ్యంలోని పక్షుల పార్కు, పులావు సెంటోసా ద్వీపాలు, సింగపూర్ నేషనల్ మ్యూజియం, ప్రపంచంలోనే అత్యంత అరుదైన మాంగ్రూవ్ అడవులకు నిలయమైన సుంగేయి బులోహ్ వెట్‌లాండ్ అభయారణ్యం ప్రధాన సందర్శన స్థలాలు.

## జెనీవా, స్విట్జర్లాండ్

ప్రకృతి అందాల దేశం స్విట్జర్లాండ్‌లో రెండో పెద్ద నగరం జెనీవా. అనేక అంతర్జాతీయ సంస్థలు ఈ నగరం కేంద్రంగా పనిచేస్తున్నాయి. చాక్లెట్లు, గడియారాలకు జెనీవా ప్రసిద్ధి. ఇక్కడ జెట్ డిఈఎయూ ఫౌంటెయిన్, పూల గడియారం ఎల్‌హోర్లోగ్ ఫ్లూరీ, సెయింట్ పియర్ కేథడ్రెల్, ప్లేస్ డ్యు బోర్గ్‌డిఫోర్ తదితర ప్రదేశాలు దర్శనీయాలు. ఇక్కడికి 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న సీఈఆర్ఎన్ పరిశోధన కేంద్రం ప్రధాన ఆకర్షణ.

## పారిస్, ఫ్రాన్స్

ఫ్రాన్స్ రాజధాని నగరం పారిస్ ఫ్యాషన్‌కు, ఈఫిల్ టవర్‌కు పేరుగాంచింది. 2024 ఒలింపిక్స్, పారాలింపిక్ ఆటలపోటీలకు ఈ నగరం ఆతిథ్యం ఇస్తున్నది. ఈఫిల్ టవర్‌తోపాటు నోటర్ డామ్ కేథడ్రెల్, లోవర్ మ్యూజియం, ఢిల్లీలోని ఇండియా గేట్‌ను పోలినఆర్క్ ఆఫ్ ట్రయంఫ్, వర్సెయిల్స్ రాజభవనం, డిస్నీలాండ్ చూడదగ్గ స్థలాలు. సీన్ నదిపై నౌకా విహారం అదనపు ఆకర్షణ.

## బ్రూనీ ఐలాండ్, ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియా టాస్మేనియా రాష్ట్రంలో పసిఫిక్ మహాసముద్రంలో నెలవైన ద్వీపం బ్రూనీ ఐలాండ్. ఉత్తర, దక్షిణ బ్రూనీ భూభాగాలను కలిపే ఇరుకైన భూసంధి ఇక్కడి ప్రధాన ఆకర్షణ. కుడిఎడమలుగా విస్తరించిన సముద్రం మధ్య రోడ్డు ప్రయాణం ఓ వర్ణించలేని అనుభూతి. ఈ ద్వీపాన్ని మొదటగా 1642లో నెదర్లాండ్స్ నావికుడు ఏబెల్ టాస్మాన్ గుర్తించాడు. గార్డెన్ సీడ్ బ్యాంక్‌లో విత్తనాలు సేకరించవచ్చు. దీనికోసం టాస్మేనియన్ వాకింగ్ కంపెనీ, రాయల్ టాస్మేనియన్ బొటానికల్ గార్డెన్ ఉమ్మడిగా వృక్షశాస్త్ర విజ్ఞానం పెంచుకునేందుకు మూడు రోజుల ట్రెకింగ్ సదుపాయం కల్పించాయి.

## లేక్ టోబా, ఇండోనేషియా

ఇండోనేషియా దేశం సుమత్రాలో 1,707 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించిన అగ్నిపర్వత సరస్సు లేక్ టోబా. సరస్సు మధ్యలో పులావు సామోసిర్ ద్వీపం ఉంటుంది. సుమారు 70,000 సంవత్సరాల



కింద అగ్నిపర్వత విస్ఫోటనం వల్ల ఈ సరస్సు ఏర్పడింది. పులావు సామోసిర్ బతక్ తెగ ఆదివాసుల సాంస్కృతిక కేంద్రం. కొన్ని రోజులపాటు అడవిలో అలా ప్రశాంతంగా తిరిగి రావాలనుకునే వారికి గొప్ప పర్యాటక ప్రదేశం లేక్ టోబా. అయితే, సరస్సులో నీటి నాణ్యత ఒక్కో దగ్గర ఒకోలా ఉంటుంది. స్థానికులను అడిగి అనువైన చోట మాత్రమే లోపలికి అడుగుపెట్టాలి. ఈ సరస్సులోని నీరు అసహాన్ నది గుండా మలక్కా జలసంధిలో కలిసిపోతుంది.

## సావో నేషనల్ పార్క్, కెన్యా

ఆఫ్రికా ఖండ దేశం కెన్యాలో 22,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించిన అభయారణ్యం సావో నేషనల్ పార్క్. ప్రపంచంలో అతిపెద్ద జాతీయ ఉద్యానవనాల్లో ఇది ఒకటి. ఆఫ్రికా ఏనుగులు, సింహాలు, వివిధ రకాల కోతులు, అడవి దున్నలు, ఖడ్గమృగాలు, నీటి ఏనుగులు, హార్టబీస్ట్ అనే జింకలు, జిరాఫీలు, జీబ్రాలు, వందలాది పక్షిజాతులతో సావో నేషనల్ పార్క్ సందర్శకులకు కనువిందు చేస్తుంది.

## పాసాడెనా, అమెరికా

కాలిఫోర్నియా రాష్ట్రంలో లాస్ ఏంజెల్స్ కౌంటీలో కొలువైన నగరం పాసాడెనా. సెయింట్ గాబ్రియెల్ పర్వతాల నేపథ్యంతో ఈ నగరం చూడముచ్చటగా ఉంటుంది. దీన్ని 1874లో థామస్ బి. ఇలియట్ స్థాపించాడు. పాసాడెనా అంటే 'లోయకు కిరీటం' అని అర్థం. చుట్టుపక్కల ఉన్న జలపాతాలు, ఏంజెలిస్ నేషనల్ పార్కు పాసాడెనాకు ప్రత్యేక ఆకర్షణలు.

## బాజ్ ఎన్‌వావ్‌జో ఇటా కుక్వేని, అమెరికా

అరిజోనా రాష్ట్రంలో భౌగోళిక అద్భుతం గ్రాండ్ కాన్యాన్ పరిసరాల్లో నెలకొంది. దీన్ని గత ఏడాది ఆగస్టులో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జాతీయ స్మారకంగా ప్రకటించారు. తొమ్మిది లక్షల ఎకరాల్లో విస్తరించిన బాజ్ ఎన్‌వావ్‌జో పీఠభూములు, కాన్యాన్లు, ఇతర భౌగోళిక అద్భుతాలతో వావ్ అనిపిస్తుంది. 3,000 వరకు సాంస్కృతిక, చారిత్రక ప్రాధాన్యం ఉన్న స్థలాలు దీని సొంతం. ఆధ్యాత్మికంగానూ ప్రాధాన్యం కలిగిందే. సిందూరపు రంగు పర్వత భాగాలు, ఇతర వన్యప్రాణులు కనువిందు చేస్తాయి.

## వాలెన్షియా, స్పెయిన్

స్పెయిన్‌లో మధ్యధరా సముద్ర తీరంలో నెలకొన్న నగరం. 2,100 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన నగరం వాలెన్షియా. ద సిటీ ఆఫ్ హండ్రెడ్ బెల్ టవర్స్ అని ఈ నగరానికి మారుపేరు. ఈ స్తంభాలలో మిగులెటె టవర్, టవర్ ఆఫ్ సాంటా కాటలినా ప్రసిద్ధిచెందినవి. నగరం మధ్యలో ఉన్న లా సియో కేథడ్రెల్ కూడా సందర్శనీయ స్థలమే. మధ్యయుగాలకు చెందిన వాలెన్షియా రాజుల కట్టడాలు ఆశ్చర్యపరుస్తాయి. ఎన్నో ఉద్యానవనాలు, ఆర్ట్ మ్యూజియంలు, సిరామిక్స్‌కు వాలెన్షియా పెట్టిందిపేరు. కన్ను ఆకారంలో ఉండే ఎల్‌హెమిస్‌ఫెరిక్, నీళ్లలో ఉండే ఎల్‌ఓషనోగ్రఫిక్ సిటీ కూడా చూడదగినవే. నడుస్తూనే వాలెన్షియాను చుట్టేయవచ్చు.

## సాలార్ డి ఉయుని, బొలీవియా


దక్షిణ అమెరికా దేశమైన బొలీవియాలో ఆండీస్ పర్వతాల్లో 12,000 అడుగుల ఎత్తులో నెలకొన్న ఉప్పు నీటి సరస్సు సాలార్ డి ఉయుని. ఆల్టిట్యూడ్ సిక్‌నెస్‌కు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్న సాలార్ డి ఉయునికి ప్రయాణించడం సాహసమే. పురాతన సరస్సులు ఎండిపోవడంతో కేవలం లవణాలు మాత్రమే మిగిలిపోయిన నేల ఇది. 10,000 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన తెల్లటి ఉప్పునేల మీద సర్‌సర్‌మని మన అడుగుల సవ్వడి తప్ప మరే శబ్దం వినిపించదు.

## ఔరికా లోయ, మొరాకో

మధ్యధరా, అట్లాంటిక్ మహాసముద్రాల్ని ఆనుకుని ఉన్న మొరాకో దేశంలో అట్లాస్ పర్వతాలు ఉన్నాయి. వీటిలోభాగమే ఔరికా లోయ. ఎత్తయిన అట్లాస్ పర్వతాల మధ్య మలుపులు తిరిగే ఔరికా నది వల్లే ఈ ప్రాంతానికి ఈ పేరు. సెట్టి %-% ఫత్మా అనే గ్రామం దగ్గర్లో.. ఏడు జలపాతాల కలయికగా ఔరికా జలపాతాలు ఉంటాయి. సంప్రదాయ అమాజిగ్ ఇండ్లు కూడా సందర్శనీయ స్థలాలే.

## క్రేటర్స్ ఆఫ్ మూన్, అమెరికా

అమెరికాలోని ఇడాహో రాష్ట్రంలో అగ్నిపర్వత పేలుళ్లు, లావా ప్రవాహం వల్ల ప్రత్యేకతను సంతరించుకున్న ప్రాంతం. దాదాపు నాలుగు లక్షల ఎకరాల్లో విస్తరించిన క్రేటర్స్ ఆఫ్ మూన్‌ను అమెరికా ప్రభుత్వం 1924లో జాతీయ ప్రాధాన్యంగల ప్రాంతంగా ప్రకటించింది. అగ్నిపర్వత పేలుళ్ల వల్ల ఏర్పడిన ఎగుడు దిగుళ్లతో ఈ ప్రాంతం అచ్చంగా చందమామ ఉపరితలాన్ని గుర్తుకుతెస్తుంది. అందుకే 'క్రేటర్స్ ఆఫ్ మూన్' అని పేరుపెట్టారు. లావా ప్రవాహం గడ్డకట్టి ఉంటుంది కాబట్టి, ఇక్కడ వృక్షాలు అంతగా కనిపించవు. వర్షపాతం కూడా తక్కువే. అయినా, లావాతో గట్టిపడిన పగుళ్లలో నీళ్లు నిల్వ ఉంటాయి. స్నేక్ నది ఈ ప్రాంతం గుండా ప్రవహిస్తుంది.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

## మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోట ప్రకటించాలి

అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



**అక్షర కలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26:**

మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోట ప్రకటించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలోని ముల్కల్ల ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోట ప్రకటించకపోవడాన్ని వ్యతిరేకిస్తూ, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1952 నుండి అసెంబ్లీకి 94 మంది మహిళలు ఎన్నిక అయితే అందులో 54 మంది మహిళలు అగ్రకులాల మహిళలే రాష్ట్ర జనాభాలో అగ్రకులాల మహిళల శాతం కేవలం రెండు శాతం మాత్రమే రాష్ట్ర జనాభాలో బీసీ మహిళల శాతం 30 శాతం ఉన్నా బీసీ మహిళలు ఎన్నికైనట్లు తెలిపారు. కేవలం ఎనిమిది మంది బిసి మహిళలు మాత్రమే ఎన్నికవ్వడం ఇది వివక్ష కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీసీ మహిళలకు పంచాయతీ నుండి పార్లమెంటు వరకు బిసి మహిళలకు జనాభా దామాషా ప్రకారం 30 శాతం వాటా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అంశాన్ని మహిళా సమాజం ముందు ఎండగడతామని బీసీ మహిళల ముందు బిజెపి ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు వెంకటయ్య, శాఖ పూరి భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి, రాజన్న చారి, ఎస్ శ్రీనివాస్, ఆర్ వెంకట్, ఆర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి జె వై ఎం అద్వర్యం లో బంగ్లాదేశ్ దిష్టి బొమ్మ దహనం



**ఉప్పల్(అక్షర కలం)డిసెంబర్:26**



బంగ్లాదేశ్ లో నిరపరాధ హిందువులపై జరుగుతున్న హత్యలు, దాడులు, ఆలయాల విధ్వంసం, మహిళలపై అత్యాచారాల పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ చిలుకానగర్ లో బి జె వై ఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సంధర్భంగా బి జె వై ఎం నాయకులు మట్లాడుతు హిందువులపై జరుగుతున్న అమానుష దాడులు మానవ హక్కుల ఉల్లంఘనకు నిదర్శనమని, ప్రపంచ సమాజం వెంటనే స్పందించాలన్నారు.సంపత్ మాట్లాడుతూబంగ్లాదేశ్‌లో హిందువులుగా జీవించడం నేరంగా మారిందని, దేవాలయాలు ధ్వంసం చేయడం, ఇళ్లను తగలబెట్టడం, మహిళలపై దాడులు జరగడం అత్యంత దుర్మార్గమైన చర్యలని తీవ్రంగా ఖండించారు. ఈ దాడులు ఇలానే కొనసాగితే హిందూ సమాజం మౌనంగా ఉండదని హెచ్చరించారు.అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు, ఐక్యరాజ్యసమితి తక్షణమే స్పందించి బంగ్లాదేశ్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, అక్కడి హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఇది రాజకీయ అంశం కాదని , ఇది మానవత్వానికి సంబంధించిన పోరాటమన్నారు. హిందువులపై జరుగుతున్న దాడులను ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ శర్మ,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సతీష్ సీనియర్ నాయకులు , మహంకాళి లక్ష్మణ్,సంగీ స్వామి యాదవ్,షామీర్పేట్ చంద్రయ్య,పుప్పాల వెంకటేశ్వర్లు,అలే నరేంద్ర ,రామరాజు యాదవ్,రామచందర్, ఎల్లగోని ప్రకాష్ గౌడ్,రాజు ,నవీన్ యాదవ్ లతో పాటు పలువురు హిందూ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి చిల్కానగర్ వాసుల కృతజ్ఞతల వెల్లువ

**ఉప్పల్(అక్షర కలం)డిసెంబర్:26**



జనాభా ప్రాతిపదికను దృష్టిలో ఉంచుకొని చిల్కానగర్ డివిజన్‌ను రెండుగా విభజించిన సందర్భంగా,జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయ అధికారులపై తగిన ఒత్తిడి తీసుకొచ్చి కీలక నిర్ణయ అమలుకు సహకరించిన ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు హృదయపూర్వక కృతజ్ఞతలు తేలియజేషారు.ఈ సందర్భంగా మాలి దశ తెలంగాణ ఉద్యమకారుడు పిల్ల నరేష్ మాట్లాడుతు డివిజన్ విభజనతో ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన, వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ నిర్ణయంపై స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. డివిజన్ ఏర్పాటు చేసిన సందర్భంగా చిల్కానగర్ చౌరస్తాలో బన సాంచా పెల్చి మిటాయి పంచుతు సంభారాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ కార్యకర్తలు,స్థానీకు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# షాద్‌నగర్‌లో ఆకృతి డెంటల్ హాస్పిటల్ న్యూ బ్రాంచ్ ఘన ప్రారంభం

### పేదలకు అందుబాటు ధరల్లో అత్యాధునిక దంత వైద్య సేవలు అందించడం అభినందనీయం.

### ఎమ్మెల్యేజ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్





**షాద్‌నగర్ అక్షర కలం**

షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఆకృతి డెంటల్ హాస్పిటల్ నూతన బ్రాంచ్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగాల సంస్థల చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానికులు హాజరై ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ? గత 11 ఏళ్లుగా డెంటల్ వైద్యురాలు డాక్టర్ భాగ్యశ్రీ ప్రజలకు అందిస్తున్న విశ్వసనీయ సేవలు అభినందనీయమని ప్రశంసిస్తూ.... ఘన సత్కారం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆదరణను మరింతగా పెంచుకోవాలని సూచించారు. ప్రజలకు ఉత్తమ సేవలే నిజమైన గుర్తింపునిస్తాయని, ఆ నమ్మకాన్ని రెట్టింపు చేసుకునేలా ముందుకెళ్లాలని ఆకృతి డెంటల్ హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు.పేదలకు అందుబాటు ధరల్లో అత్యాధునిక దంత వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే శంకర్ ప్రశంసించారు.అనంతరం డాక్టర్ భాగ్యశ్రీ మాట్లాడుతూ? 2014 నుంచే షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో బ్రాంచ్?1 ద్వారా నాణ్యమైన దంత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సేవలను మరింత విస్తృతంగా అందించాలనే లక్ష్యంతోనే ఆకృతి డెంటల్ హాస్పిటల్ న్యూ బ్రాంచ్‌ను ప్రారంభించినట్లు వివరించారు. అనుభవజ్ఞులైన సీనియర్ డెంటల్ వైద్యుల పర్యవేక్షణలో, అత్యాధునిక సాంకేతిక పరికరాలతో అన్ని రకాల దంత చికిత్సలను అందిస్తున్నామని చెప్పారు.ఇంతవరకు మెరుగైన డెంటల్ చికిత్సల కోసం హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై అలాంటి అవసరం లేకుండా స్థానిక పట్టణ కేంద్రంలోనే అత్యాధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యమే తమ ప్రధాన లక్ష్యమని, అందుకే అతి తక్కువ ధరలకే అత్యుత్తమ నాణ్యత గల దంత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకృతి డెంటల్ హాస్పిటల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నూతన బ్రాంచ్ ప్రారంభాన్ని ఘనంగా జరుపుకున్నారు.



# యాసంగి రైతు భరోసా కోసం రైతన్నలు ఎదురుచూపు

### యాసంగి పనులు మొదలైనా.. ఇంకా అందని సాయం

**అక్షరకలం చండూరు**

చండూరు మండలంలో యాసంగి సాగు పనులు ఊపందుకున్నప్పటికీ, ప్రభుత్వం నుండి రావాల్సిన యాసంగి రైతు భరోసా పెట్టుబడి సాయం ఇంకా అందకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విత్తనాలు, ఎరువులు కొనడానికి చేతిలో చిల్లిగవ్వ లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. పెట్టుబడి కోసం పడిగాపులుసాధారణంగా సీజన్ ప్రారంభంలోనే పెట్టుబడి సాయం అందుతుందని ఆశించిన రైతులకు రోజులు గడుస్తున్నా... ప్రభుత్వ ప్రకటన రాకపోవడంతో నిరాశే మిగులుతోంది. మండలంలోని చాలా గ్రామాల్లో రైతులు దుక్కులు దున్ని, నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కూలీలకు డబ్బులు ఇవ్వడానికి, ఎరువులు కొనడానికి రైతు భరోసా డబ్బులే ఆధారమని వారు చెబుతున్నారు. ఇప్పటికే అకాల వర్షాలు, పంట నష్టాలతో సతమతమవుతున్న తమను, పెట్టుబడి సాయం ఆలస్యం చేసి మరింత ఇబ్బంది పెట్టవద్దని రైతులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు యాసంగి రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# అయినా సరే.. మొగిలిగిద్ద అభివృద్ధి బాధ్యత నాదే..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**ఎమ్మెల్యేను కలుసుకున్న మొగలిగిద్ద సర్పంచ్ బుగ్గ కృష్ణ**

**గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతి**

**షాద్ నగర్ అక్షర కలం**

షాద్ నగర్ నియోజకవర్గంలోని అత్యంత చారిత్రాత్మక గ్రామమైన మొగలిగిద్ద అభివృద్ధి తన బాధ్యతని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామ నూతన సర్పంచ్ బుగ్గ కృష్ణ, ఉప సర్పంచ్ రాము తదితర వార్డు సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వగృహంలో శుక్రవారం వాటిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించి చేదోడు వాదోడుగా నిలవాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ సర్పంచ్ బుగ్గ కృష్ణ ఉపసర్పంచ్ రాములు అదేవిధంగా వార్డు సభ్యులను తదితరులను ఆప్యాయంగా పలకరించి వారిని సత్కరించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓటమి చెందిన విషయం విధితమే. అయితే బుగ్గ కృష్ణ





సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొం దడం పట్ల ఎమ్మెల్యే శంకర్ బుగ్గ కృష్ణులు ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సన్మానించారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు పార్టీలు ఉంటాయని ఆ తర్వాత అభివృద్ధి విషయంలో రాజకీయాలు ఒకతీతంగా అందరూ కలిసిమెలిసి గ్రామాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఎవరు గెలిచినా ఎవరు ఓడిన మొగలిగిద్ద గ్రామ అభివృద్ధి తన బాధ్యత అని అక్కడి ప్రజలు తనవారేనని గెలుపు ఓటములతో తనకు సంబంధం లేదని అన్నారు. మొగలిగిద్ద గ్రామ అభివృద్ధి కోసం దాదాపు 63 కోట్ల రూపాయలకు పైగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ గ్రామాన్ని సందర్శించి నిధులు ఇచ్చారని, గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తూ ముఖ్యమంత్రి సూచించిన విధంగా గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో సర్పంచ్ బుగ్గ కృష్ణ ,ఉపసర్పంచ్ రాము తదితర వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయతీలకు మహర్దశ.!

**సర్పంచులకు కొత్త సంవత్సరం కానుక**

**పెద్ద పంచాయతీలకు రూ. 10 లక్షలు, చిన్న పంచాయతీలకు రూ.5 లక్షలు**

**నిధులు మంజూరు చేస్తామని సీఎం ప్రకటన**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1782 గ్రామపంచాయతీలు**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచ్ లకు కొత్త సంవత్సరం కానుక ప్రకటించారు.నిధులు లేక నీరసించిన పంచాయతీలకు సీఎం తీపి కబురు అందించారు. స్పెషల్ డెవలప్మెంట్ నిధులను నేరుగా సర్పంచ్ లకే అందిస్తామని ఆయన ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా పెద్ద పంచాయతీలకు రూ10లక్షలు, చిన్న పంచాయతీలకు రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తామని చెప్పడంతో సర్పంచ్ లలో జోష్ పెరిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1782 గ్రామపంచాయతీలు ఉండగా, ఇందులో దాదాపు 30 శాతం చిన్న పంచాయతీ లు ఉన్నాయి. పంచాయతీలకు ప్రధాన ఆదాయం 15వ ఆర్థిక సంఘం నుండే వస్తుంది. జనాభా ప్రాతీ పదికన వచ్చే ఈ నిధులు తలసరిగా వస్తాయి. పెద్ద గ్రామపంచాయతీల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జరిగే చోట, వెంచర్ ఏర్పాటు, పారిశ్రామిక వాడల్లో పన్నులు, వాణిజ్య సముదాయాల ఆదాయంతో కొంత మేర మెరుగైన ఆదాయం వస్తుంది. ఇక చిన్న గ్రామపంచాయతీల్లో కనీసం ఇంటి పన్ను కూడా వసూలు చేయలేని పరిస్థితి. బీఆర్ఎస్ హయాంలో 500 జనాభా కలిగిన తండాలను, ఆవాస ప్రాంతాలను పంచాయతీలుగా ఏర్పాటు చేశారు.అప్పట్లో కొన్ని రాజకీయ కారణాల వలన 500 లోపు జనాబా ఉన్న ప్రాంతాలు కూడా పంచాయతీలుగా ఏర్పడ్డాయి. నల్గొండ జిల్లాలో 24 కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయి. చిన్న పంచాయతీలకు నిధులు సరిపోక జీతాలు చెల్లించలేక, వీధి దీపాలు ఏర్పాటు చేయలేక, ట్రాక్టర్, ఆటోల ఈఎంఐలు చెల్లించలేక నానా అవస్థలు పడ్డారు. డీజిల్ పోయలేని స్థితిలో మరమ్మతులు చేయలేక ట్రాక్టర్లను మూలనపడేశారు. ఈ క్రమంలోకొందరు సర్పంచ్ లు, ఆస్తులు కూడా అమ్ముకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొన్ని గ్రామపంచాయతీలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి.

## ఎంతో సంతోషిస్తున్నాం....

**.జడిగె బిక్షపతి యాదవ్**

**(వలిగొండ మండలం మొగిలిపాక సర్పంచ్)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు. ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొ ందిన సర్పంచ్, వార్డు సభ్యులకు బంపర్ ఆఫర్ గా మేజర్ గ్రామ పంచాయతీకి 10 లక్షలు, చిన్న గ్రామ పంచాయతీకి 5 లక్షలు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మేమందరం సంతోషం వ్యక్తం చేస్తున్నాం. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా విజ్ఞప్తి పరిశీలించాలని కోరుతున్నాము. అదనంగా మరిన్ని నిధులు మంజూరు చేయాలని మనవి చేస్తున్నాం.



పనులకు అడుగులు ముందుకు పడే అవకాశం ఉంటుందని ఆశిస్తున్నారు.

### రెండేళ్లుగా స్తబ్దత.

.రెండు సంవత్సరాలుగా జీపిలకు పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు నిలిచిపోయాయి. ప్రత్యేకాధికారులు భారంగా నెట్టుకు వచ్చారు. గ్రామాల్లో కార్యదర్శులు సొంత డబ్బును సౌకర్యాలు కల్పన కోసం వెచ్చించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాకపోవడంతో అప్పులు తెప్పి కార్యదర్శులు పనులు చేపట్టారు. మాజీ సర్పంచులు అడ్వాన్స్ గా గ్రామాలలో పనులు చేపట్టారు. మాజీలతోపాటు కార్యదర్శులకు లక్షల్లో బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. ఎంబి రికార్డులు చేయించుకొని గ్రాంట్ రాగానే రాబట్టుకునేందుకు మాజీలు జిపి ల చుట్టూ తిరుగుతున్నారు. కార్యదర్శిలు సైతం తెచ్చిన అప్పులకు ఎంతకాలం వడ్డీలు కట్టాలని వాపోతున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు....

**తండ మంజుల నరసింహా గౌడ్ (పల్లెర్ల గ్రామ సర్పంచ్)**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో గ్రామల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని పల్లెర్ల గ్రామ సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద గ్రామ పంచాయతీలకు 10లక్షలు, చిన్న గ్రామపంచాయతీకి 5లక్షలు ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది. నిదులు గ్రామాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.గతంలో ప్రత్యేక నిధులు ఇచ్చిన దాఖలాలు లేవు

### అభివృద్ధి పనులకు అడుగులు....

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని దాదాపు గ్రామాలు జీరో బాలన్స్ తో కొట్టుమిట్టాడ ుతున్నాయి. కనీసం గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇచ్చుకోలేని స్థితి ఉంది. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడం. గ్రామాల్లో చిన్న, చిన్న పనులు చేపట్టడానికి ఎలా ముందుకు వెళ్లాలని ఆలోచిస్తున్న తరుణంలో సీఎం ప్రకటన వారికి ఊరటం నిచ్చింది. ఎమ్మెల్యేలకు ఇచ్చిన విధంగానే గ్రామ పంచాయతిలకు సీఎం నిధుల నుంచి స్పెషల్ డెవలప్ మెంజ్ ఫండ్ ఇస్తుండడంతో గ్రామాల్లో అభివృద్ధి

### మూడు విధాల ఆదాయం

పంచాయతీలకు మూడు రకాలైన ఆదాయలు ఉంటాయి. ఇంటి పన్ను, నీటి పన్ను, వ్యాపార పన్ను, వారాంతపు సంతల పన్ను, పంచాయతీ స్థలాలు అద్దెకివ్వడం ద్వారా వచ్చే ఆదాయం వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం స్టాంపు డ్యూటీ వాటా, భూముల కొనుగోలు, రిజిస్ట్రేషన్లు, ఆర్థిక సంఘం ద్వారా అభివృద్ధి, పనుల కోసం ఇచ్చే సాధారణ గ్రాంట్ల ద్వారా పంచాయతీలకు ఆదాయం వస్తుంది. కేంద్రం ద్వారా ఐదేళ్ల కోసారి ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల ఖాతాల్లోకి వస్తాయి.

# అందమైన చిరునవ్వుకు,సంపూర్ణ ఆరోగ్యానికి దంతాల ఆరోగ్యం ఎంతో ముఖ్యం



**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**ఆకృతి డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**షాద్ నగర్ అక్షర కలం**

శరీర ఆరోగ్యానికి దంత ఆరోగ్యం ఎంతో ముఖ్యమని,అందమైన చిరునవ్వుకు,సంపూర్ణ ఆరోగ్యానికి దంతాల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని అటువంటి దంతాల ఆరోగ్య రక్షణ కొరకు ఆకృతి దంత వైద్యశాల ఏర్పాటు అభినందనీయమని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ రోడ్డులో మోహన్ మరియు డాక్టర్ భాగ్యశ్రీ నూతనంగా ఏర్పాటు చేసిన ఆకృతి దంత వైద్యశాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కానుగు,అనంతయ్య ఈశ్వర్ రాజు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘునాథ్ యాదవ్,రాయికల్ వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ యువ నాయకులు లింగం, దినేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# 100 సంవత్సరాలు ప్రజల గుండెల్లో

**మరో వందేళ్లయినా ప్రజాక్షేత్రంలోనే**

**ఈ దేశంలో శతవసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ**

**సమ సమాజం, సమానత్వమే ఏకైక ఏజెండా**

**జనవరి 18న ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**జిల్లాలో ఘనంగా సిపిఐ శతవసంత వేడుక**

**కొత్తగూడెం కేంద్రంలో భారీ ర్యాలీ, జెండా ఆవిష్కరణలు**

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 26**



ఈ దేశంలో శత వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని, తొలినాళ్ల నుండి ఇప్పటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలు కోసం పోరాటాలు సాగించిందని, రానున్న మరో వందేళ్లు కూడా ఇదే స్పూర్తితో ప్రజా క్షేత్రంలో మనగలమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావడంతో జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంకాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్, పోస్టాఫీస్ సెంటర్లో సాబీర్ పాషా అరుణ పతాకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో వేలాది మందితో భారీ ర్యాలీ జరిగింది. ఓల్డ్ డిపో సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సూపర్బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటరు చేరుకుంది. ఆ సెంటర్లో ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం హామీల వర్కర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎర్రజెండాను ఎగురవేశారు.అనంతరం పాషా మాట్లాడుతూ 1925లో కాన్పూరులో ఆవిర్భవించిన సిపిఐ నేటితో శంత వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. భారతజాతీయ స్వతంత్రోధ్యమంలో సైతం తనదైన పాత్రపోషించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిందని, భరతమాతను బానిస సంకెళ్ల నుండి విముక్తి చేసేందుకు సిపిఐకి చెందిన ఎందరో యువ కిషోరాలు రక్తతర్పణం చేశారని, చెల్లా చెదురుగా ఉన్న ఆస్థానాలను భారతదేశంలో విలీనం చేసేందుకు అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. పెత్తందారీ, జమిందారీ విధానాలను రూపు మాపేందుకు కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు అజరామరమని అన్నారు. నాటి నుండి నేటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఎర్రజెండా నిలుస్తోందని, పీడత ప్రజల విముక్తి కోసం పుట్టుకొచ్చున్న సిపిఐ వారి పక్షాన నిరంతరం పోరాడుతోందని, లక్షలాది ఎకరాల భూములను పేదలకు వంచిందని తెలిపారు. అంతరాలు లేని సమాజమే సిపిఐ ధ్యేయమని, సంపదన కొందరి చేతుల్లో నిక్షిప్తమై ఉండటం కాదని, ఆ నంద అందరికీ సమానంగా పంచబడాలనేదే సిపిఐ ఏకైక లక్ష్యమని, సమానత్వం, సమ సమాజ స్థావనకు ఎంతటి త్యాగాలకైనా వెనకడుగు వేసేది లేదన్నారు. దేశంలో మతం పోకడలకు అడ్డుకట్ట వేసేందుకు సిపిఐ ముందుకు సాగుతుందని, మతం, కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధిపొందేందుకు చూస్తున్న ఛాందన వాదులకు త్వరలోనే బుద్ధి చెబుతామన్నారు. పాలకులు ప్రజలకిచ్చిన హామీలను నిలుపుకోవాలని, లేదంటే ప్రజాగ్రహానికి గురుకాక తప్పదన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరాటం చేసి విజయతీరాలకు చేరిందని, సిపిఐని నిలువరించాలని ప్రయత్నించిన వారికి నిరాశే మిగిలిందని చెప్పారు. ఎర్రజెండా పనై పోయిందని కారుకూతలు కూసే వారికి గ్రామపంచాయితీ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టని, సిపిఐని లేకుండా చేద్దామని చూసిన అనేక పార్టీలు కాల గర్భంలో కలిసిపోయాయని గుర్తుచేశారు. అధికారం, పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, ప్రజలను నమ్మించి మోసంచేసే పాలకులను నిలదీస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతటి ఉద్యమానికైనా, త్యాగానికైనా వెనుకాడబోమని చెప్పారు. జనవరి 18న ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ 5 లక్షల మందితో జరగనుందని, ఆ సభకు ప్రపంచ దేశాల నుండి అనేక మంది తరలివస్తున్నట్లు చెప్పారు. సభకు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలను తరలించేందుకు నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళీ, జి వీరస్వామి, కందుల భాస్కర్, ఫయూమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ధీటి లక్ష్మీపతి, గెద్దాడ నగేష్, మునిగడప వెంకన్న, నెరేళ్ల రమేష్, మ్యూనిగడప పద్మ, పోలమూరి శ్రీను, రత్నకుమారి, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, నూతన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్నేహితుని కుటుంబానికి చేయూత

## రూ. 40 వేలు కుటుంబ సభ్యులకు అందించిన1998-1999 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు



మిర్యాలగూడ డిసెంబర్ 26 అక్షర కలం

అనారోగ్యానికి గురై మృతి చెందిన స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు మిర్యాలగూడ మండలం ఆలగడపకు చెందిన చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలల1998 1999 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి విద్యార్థులు రూ రూ 40 వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు మనోవర్తి ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ తమతో పాటు చదువుకునీ ఇటీవల అకస్మాత్తుగా ఆరోగ్యానికి గురై మరణించిన షేక్ సైదులు కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ చేయూత ఫౌండేషన్ ద్వారా తమ వంతు చేయూతను అందించామన్నారు. తమతో పాటు చదువుకుని చిన్న వయసులోనే అకస్మాత్తుగా మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబాన్ని తమ చేయుత ఫౌండేషన్ ద్వారా ఎల్లవేళలా ఆదుకుంటామని తెలిపారు. చేయూత ఫౌండేషన్ సభ్యులు ముసిలి శ్రీను, కత్తి అంజి, గంగయ్య, పూసపాటి సైదులు, మంద శ్రీను, వెంకటయ్య, మంద వెంకన్న, సురేష్, రామన్న, కాటయ్య తదితరులు ఉన్నారు.

# వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ



మేడిపల్లి(అక్షర కలం)డిసెంబర్:26

అనునిత్యం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి అండగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్?మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్.ఈ సందర్భంగా శ్రీ వేం నరేందర్ రెడ్డిని సల్లగ చుడాలని ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ఇవ్వాలని భగవంతుణ్ణి కొరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తో పాటు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇన్చార్జ్ కొల్లాన్ హనుమంత్ రెడ్డి,కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, సీనియర్ నాయకులు భూపాతి రెడ్డి,జి హెచ్ ఎం సి ఫ్లో లీడర్ ద్వారపల్లి రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంజనాపురంలో ఎపి, తెలంగాణ మూడు జిల్లాల క్రికెట్ టోర్నమెంట్...2026



అక్షర కలం/ సత్తుపల్లి

నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలతో తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలోని అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో క్రికెట్ టోర్నమెంట్.. 2026 నిర్వహించనున్నట్లు శుక్రవారం అంజనాపురం క్రికెట్ కమిటీ సభ్యులు తెలిపారు. 2026 జనవరి 06వ తేదీ నుండి జనవరి 12వ తేదీ వరకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా. ఈ మూడు జిల్లాల స్థాయిలో టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలియజేశారు.దాతలసహకారంతో ప్రధమ బహుమతి రూ.25,000, ద్వితీయ బహుమతి రూ.20,000, తృతీయబహుమతిరూ. 15,000లు అందిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు. అదేవిధంగా బెస్ట్ బ్యాట్స్మెన్ కు రూ.1000, బెస్ట్ బౌలర్ కు రూ.1000లు బహుమతులు అందిస్తామని చెప్పారు. ఎంట్రీఫీజురూ.1000లు అని, రిజిస్ట్రేషన్ ఆఖరి తేదీ 2026 జనవరి 05వ తేదీన ముగుస్తుందని తెలియజేశారు. రూల్స్ అండ్ కండిషన్స్ తో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లుచెప్పారు.రిజిస్ట్రేషన్ కు సంప్రదించవలసిన సెల్ ప్రకాష్-9701068490,వి.ఉపేందర్-9618170051లలో ఎవరినైనా సంప్రదించి క్రికెట్ టోర్నమెంట్ లో ఆడదలచిన జట్లు గడువు తేదీ లోపల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.

# ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటం

## ఘనంగా సీపీఐ శత వార్షికోత్సవాలు



అక్షర కలం : చిట్యాల

ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్ అన్నారు. సిపిఐ 100 వార్షికోత్సవాల సందర్భంగా సీపీఐ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగా ఆ పథకం పేరు మార్చడం జరుగుతుందని పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా సిపిఐ ఉద్యమిస్తుందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా సిపిఐ ప్రజా ఉద్యమాలకు సిద్ధమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా దేశగోని బాలరాజు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి ఎస్కె షరీఫ్, దేవేందర్, దండిగా నరసింహ, రావుల చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలీపురం ఏరియా ఆసుపత్రిలో రోగులకు దుప్పట్లు పంపిణీ చేసిన అక్షిత సేవా ఫౌండేషన్:





హైదరాబాద్: డిసెంబర్ 26,( అక్షర కలం న్యూస్):

ఆపదలో అవసరమైన సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి మేమున్నామని వనస్థలీ పురం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యక్షం అయ్యింది అక్షిత సేవా ఫౌండేషన్ బృందం. శుక్రవారం నాడు రంగారెడ్డి జీల్లా వనస్థలీ పురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అక్షిత ఫౌండేషన్ చైర్మెన్ సన్నీ కుమార్ రాపాక రోగులకు అవసరమైన దుప్పట్లను అందజేశారు. ప్రస్తుత సమయంలో చలి తీవ్రస్థాయిలో ఉన్నందున ఆసుపత్రులలో ఉన్న రోగులకు డాక్టర్లు ఇచ్చే వైద్యానికి తోడుగా, రోగుల శరీర రక్షణకు సంబంధించి దుప్పట్లను అందజేస్తున్నామని అక్షిత ఫౌండేషన్ చైర్మెన్ సన్నీ కుమార్ రాపాక మీడియా తో పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమం రోగులకే కాకుండా ఆసుపత్రులలో నైట్ డ్యూటీ చేసే సెక్యూరిటీ గార్డులకు కూడా దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలీపురం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కృష్ణ , డాక్టర్ సుధీర్ బాబు లతో పాటు ఇంచార్జ్ నర్సులు,కొడారి సందీప్, సునీల్, సుగుణ్,వినోద్, రాజ్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా సంతకాల సేకరణ:

అక్షర కలం : చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ ఒకటవ వార్డు లో పరిధిలోని శివనేనిగూడెం లో ఉన్న డంపింగ్ యార్డ్ ను అక్కడినుండి తొలగించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సంతకాల సేకరణ అనంతరం సంతకాల ప్రతులను నకరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య లకు అందజేశారు. ఈ సందర్భంగా



అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ శివనేనిగూడెంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణం దెబ్బతిని ప్రజలు తీవ్ర అనారోగ్యాల కు గురవుతున్నారని వెంటనే డంపింగ్ యార్డ్ ను అక్కడినుండి మరోచోటికి మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రుద్రవరం లింగస్వామి, పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, సిపిఎం కార్యదర్శి బొబ్బలి సుధాకర్ రెడ్డి, రుద్రవరం సునీల్, రుద్రవరం దశరథ, కన్నెబోయిన శ్రీధర్, గోకుల నరేందర్ రెడ్డి, పలమాకుల అర్జున్, రుద్రవరం శ్రీకాంత్, రుద్రవరం మధు పాల్గొన్నారు.




# జాతీయ వీర బాలల దినోత్సవం

## జోరా సింగ్, ఫతే సింగ్లకు ఏబీవీపీ నివాళి



అక్షర కలం : చిట్యాల



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చిట్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో జాతీయ వీర బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాలలో జోరా సింగ్ మరియు ఫతే సింగ్ చిత్రపటానికి విదార్థులు పూలతో నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏబీవీపీ మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు కొంపల్లి సూర్య , చిట్యాల పట్టణ కార్యదర్శి వంగూరు గణేష్ మాట్లాడుతూమొఘలుల అరాచక పరిపాలనను ఎదిరించి ప్రాణత్యాగానికి వెనుకాడ కుండ గురువు గురు గోవింద్ సింగ్ కుమారులు 7 సంవత్సరాల ఫతేసింగ్, 9 సంవత్సరాల జొరావర్ సింగ్ వీరగాథను వారి త్యాగాలను దేశ ప్రజలు నిత్యం స్మరించుకోవాలని అన్నారు. చిన్నపిల్లలు అయినా సరే తండ్రి, అన్నల బాటలో దేశం కోసం, ధర్మం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన భారత మాత ముద్దు బిడ్డలు అని నాటి నవాబ్ వజీర్ ఖాన్ చూపెట్టిన ప్రలోభాలకు లొంగకుండా చూపెట్టిన భయానికి భయపడకుండా తమ తండ్రి గురు గోవింద్ సింగ్ గౌరవ మర్యాదలను కాపాడుకుంటూ ఈ దేశ ధర్మ స్వాభీమానాన్ని ఏ విదేశీ దురాక్రమదారుడి ముందు తాకట్టు పెట్టకుండా నవాబ్ 24 డిసెంబర్ 1704 న సజీవ సమాధిని చేస్తున్న సరే వారిలో ఎక్కడ భయము అనేది లేకుండా స్వాభిమానంతో వీరత్వాన్ని ప్రదర్శించి ఈ దేశ ధర్మ స్వాభిమానం అన్నిటికంటే విలువైనదని పసివయసులో ప్రాణత్యాగం చేసి నిరూపించిన ఆ వీర బాలలను వారి త్యాగాన్ని ప్రతి భారతీయుడు ప్రతిదినము స్మరించుకుంటు స్ఫూర్తిగా తీసుకోవలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర సంయుక్త కార్యదర్శి సిద్దు , యశ్వంత్ దీక్షిత్ పాల్గొన్నారు.

# ఘనంగా తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు ఉదమ్ సింగ్ జయంతి

మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 26 అక్షర కలం ప్రతినిధి:-

మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పీవ్ హాల్, రాణి పీవ్ హాల్, దంపతులు చేతుల మీదుగా తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు ఉదమ్ సింగ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే. పురుషోత్తం మాట్లాడుతూ..ఉదమ్ సింగ్ జననం (షేర్ సింగ్) డిసెంబర్ 26, 1899 పంజాబ్ లోని సునమ్ గ్రామంలో షేర్ సింగ్ గా జన్మించారు. ఒక భారతీయ విప్లవకారుడు జలియన్ వాలాబాగ్



మారణ హోమానికి ప్రతీకారంగా లండన్ లో మైఖేల్ ఓ డైయర్ ను హత్య చేసి అమరుడైన యోధుడు. బాల్యంలో తల్లిదండ్రులను కోల్పోయి అమృత సర్ లోని అనాధాశ్రమంలో పెరిగిన సింగ్. 1919 నాటిఊ ఊచ కోతకు సాక్షిగా నిలిచి 21 సంవత్సరాల తర్వాత ప్రతి కారం తీర్చుకున్నాడు. ఆయనను షహిద్- ఇ- ఆజం గొప్ప అమరుడని పిలుస్తారు. గదర్ పార్టీ విదేశాల్లోని భారతీయులను ఏకం చేసి వలస పాలలను కూల్చి వేయడానికి గదర్ పార్టీలో చేరాడు. జైల్లో ఉన్నప్పుడు ఆయన తన పేరును రామ్ మహమ్మద్ సింగ్ ఆజాద్ గా మార్చుకున్నాడు.1940 మార్చి13న, జలియన్ వాలాబాగ్ మారణ హోమానికి కారణమైన మైఖేల్ ఓ డైయర్ ను లండన కాక్టన్ హాల్ లో కాల్చి చంపారు. ఈ హత్యకు గాను ఆయనకు ఉరిశిక్ష విధించబడింది. జూలై 31, 1940 న లండన్ లో ఉరి తీయబడ్డారు. ఉదమ్ సింగ్ ధైర్యం, దేశభక్తి ప్రతీకగా నిలిచారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రను ముందు తరాలకు పరిచయం చేసి వాళ్ల త్యాగాల్ని ఈనాటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం అన్నారు. మరుగున పడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పిల్ హాల్ ద్వారా మహనీయుల జయంతి, వర్ధంతి లు ఎంతో అభినందనీయమన్నారు. ఆయన త్యాగాన్ని గౌరవిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆయన పేరు మీద ఉదమ్ సింగ్ నగర్ జిల్లాను ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు ఎం. జీవన్, ఏ. తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాడి హేయమైన చర్య

## పిల్లి రామరాజుపై దాడిని నివసిస్తూ బీసీ సంఘాల ఆందోళన

## జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఫ్లెక్సీ దగ్ధం

అక్షరకలం నల్గొండ

బీజేపీ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు యాదవ్ పై ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి దాడి చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ లో బీసీ సంఘాలు, యాదవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు స్థానంలో ఉండి పార్టీ నాయకుడి పైనే దాడి



చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. పిల్లి రామరాజు యాదవ్, యాదవ సమాజానికి నాగం వర్షిత్ రెడ్డి వెంటనే భేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో, తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. నాగం వర్షిత్ రెడ్డి ఫ్లెక్సీని దహనం చేశారు. ఆందోళన ఉధృతం అవడంతో పోలీసులు ఘటన స్థలానికి వచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కుల అహంకారంతో నాగం వర్షిత్ రెడ్డి బీసీ వర్గాలకు చెందిన నాయకుడిని అవమానించారని, వెంటనే అతడిని జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని యాదవ్ సంఘం జాతీయ



అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిసి, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# భవన కార్మికులు ప్రతి నెల 1వతేదీన సెలవు తీసుకోవాలి.

**బి. వెంకటనారాయణ, శివరాత్రి ఎల్లయ్య.**

**ఇల్లందు /అక్షర కలం.**



భవన కార్మికులు, కంకర పని కార్మికులు ప్రతి నెల ఒకటవ తేదీన సెలవు తీసుకోవాలని,ఆరోజున ఎవరు పని చేయకూడదని ఏమీ కాదులే అని పనిచేస్తే పనిచేసిన ప్రతి కార్మికుడు,మేస్త్రి సంఘానికి 5000 రూపాయల జరిమాన చెల్లించ వలసి వస్తుందని ఇల్లందు భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు శివరాత్రి ఎల్లయ్య ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ తెలిపారు. సీతారామ థియేటర్ పెట్రోల్ బంక్ వద్ద జరిగిన కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీన ప్రతి కార్మికుడు మేస్త్రి సెలవు తీసుకోవాలని కోరారు. ఇంటి యజమాని ముహూర్త బలానికి పని కావాలంటే సంఘానికి రెండు వేల రూపాయలు కట్టి ఆరోజు మెషిన్ మేస్త్రి తోను కూలివారి తోనూ పని చేయించుకోవచ్చు అని వారు తెలిపారు. ఇల్లందు మండలం కాకుండా వేరే మండలాల నుండి ఇల్లెందుకు పనికిరావాలంటే సభ్యత్వంగా 2000 రూపాయలను సంఘానికి కట్టాల్సి ఉంటుందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం ఇల్లందు ప్రకటించిన విధంగా మెషన్ మేస్త్రీకి వేయి రూపాయలు,కూలి వారికి 700 రూపాయలు మట్టి పనికి ఎనిమిది వందల రూపాయలు, కంకర పనికి ఎనిమిది వందల రూపాయలు నిర్ణయించనైనదని వారు తెలిపారు. పని వేళలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చేయాల్సి ఉంటుందని తెలిపారు. పైన తెలిపిన నియమ నిబంధనలకు అందరూ మన సంఘానికి కట్టుబడి ఉండాలని నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తప్పవని వారు పేర్కొన్నారు.

# ఎంపీ వద్దిరాజు,మాజీ మంత్రి గంగుల మున్నూరుకాపు ప్రముఖులతో కలిసి కోకాపేటలో సమావేశం




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి గంగుల కమలాకర్ తదితర ప్రముఖులు కోకాపేటలో మున్నూరుకాపు ఆత్మగౌరవ భవనం నిర్మాణపు పనులను పర్యవేక్షించారు.మున్నూరుకాపు ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం హైదరాబాద్ కోకాపేట వద్ద 5 ఎకరాల భూమిని కేటాయించిన విషయం తెలిసిందే.మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి కమలాకర్, సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీరమల్ల ప్రకాష్, సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ మీసాల చంద్రయ్య, కౌన్సిల్ సభ్యులు సుంకర బాలకిషన్,సీ.విఠల్,రౌతు కనకయ్య తదితర ప్రముఖులు శుక్రవారం కొనసాగుతున్న నిర్మాణపు పనులను పరిశీలించారు.పనులను మరింత వేగవంతం చేసేందుకు చేపట్టవలసిన కార్యాచరణ గురించి సుమారు మూడు గంటల పాటు సమావేశమై చర్చించారు.ఇందులో భాగంగా వచ్చే నెల 11వతేదీన రాజకీయాలకు అతీతంగా మున్నూరుకాపు పెద్దలతో విస్తృత స్థాయి సమావేశం జరపాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో సంఘం ప్రముఖులు గాలి అనిల్ కుమార్,మంగళారపు లక్ష్మణ్,కాశెట్టి కుమార్,లవంగాల అనిల్ కుమార్,ఆవుల రామారావు, ఇసంపల్లి వెంకన్న,కే.ఏస్.ఆనందరావు,ఎర్రా నాగేంద్రబాబు,అల్వూరి కుమాం పాల్గొన్నారు.

# వేమన్న జన్మదినం సందర్భంగా అనాధలకు దుప్పట్ల పంపిణీ: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**హనుమకొండ : అక్షర కలం**

సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ టిపిసిసి స్టేట్ సీనియర్ వైస్ చైర్మన్ ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సర్క్యూట్ హౌస్ లోని స్పందన మానసిక వికలాంగుల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపిన అనంతరం, చిన్నారులు చలితో బాధపడుతున్నట్టు గమనించిన డాక్టర్ రామకృష్ణ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్




రామకృష్ణ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారీ సలహాలతో గత రెండు సంవత్సరాల కాలంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయి. పార్టీ కార్యకర్తలను నాయకులను సమన్వయం చేస్తూ ప్రభుత్వంలోనూ పార్టీలోనూ అందరికీ న్యాయం జరిగేలా చూస్తున్న వేం నరేందర్ రెడ్డి గారికి డాక్టర్ రామకృష్ణ ధన్యవాదాలు మరియు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ ఆరూరి సాంబయ్య రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీ శ్వేత జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి నాయకులు వల్లాల




జగన్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సెక్రటరీ రెల్ల శ్రీధర్ హనుమకొండ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్ల పెల్లి మేరీ తాళ్లపల్లి సుధాకర్ తాళ్లపల్లి జెకె అడ్వకేట్ ఝాన్సీ మండల సమ్మయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెంత కాలం.. మీ నిర్లక్ష్యం..?

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించలేని అసమర్ధ ప్రభుత్వం

## ముగ్గురు మంత్రుల ఇలాఖాలోనే జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం

## బిజెపి తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు..

**అక్షర కలం/ ఖమ్మం నగరం:**

ఖమ్మం: జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలోనే పెట్టిందని, అదేవిధంగా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని స్పష్టమైన హామీలు గుప్పించి మూడు సంవత్సరాలు అవుతున్న ఇంకా జర్నలిస్టులను మోసం చేస్తూనే ఉన్నారని, ఇంకెంతకాలం మీ నిర్లక్ష్యం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదముద్ర, ప్రత్యేక జీవో, సిసిఎల్ అనుమతితో ఖమ్మం జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకోసం కేటాయించిన 23.02 ఎకరాల స్థలాన్ని అప్పగించేందుకు సిద్ధపడ్డ కలెక్టర్ ను కూడా ఆపిన అసమర్ధ ప్రభుత్వం అని అన్నారు.జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఇకపై రాజీలేని పోరాటమే శరణ్యమని, మీ ఈ పోరాటంలో బీజేపీ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు స్పష్టం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్%-%2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణలతో పాటు జిల్లా నాయకులు వారి స్వగృహంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి, ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ - 2843) జిల్లా నాయకత్వానికి ఆయన అభినందనలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సమస్యలను



రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ఇళ్ల స్థలాల అంశంలో కొనసాగుతున్న నిర్లక్ష్య వైఖరి తీవ్రమైన ఆవేదన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు.ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు గత ప్రభుత్వ హయాంలో క్యాబినెట్ ఆమోదంతో, ప్రత్యేక జీవో 147 ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల ప్రభుత్వ భూమిని ఈరోజు వరకు పంపిణీ చేయలేకపోవడం పాలకుల ఘోర వైఫల్యమే కాకుండా, జర్నలిస్టుల పట్ల చూపుతున్న స్పష్టమైన నిర్లక్ష్యానికి నిదర్శనమని దేవకి వాసుదేవరావు తీవ్రంగా విమర్శించారు. ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులు రాష్ట్ర కేబినెట్‌లో ఉన్నప్పటికీ, వారి ఇలాఖాలోనే రెండు దశాబ్దాల కాలంగా పోరాటం చేస్తున్న నాలుగో స్తంభానికి న్యాయం జరగకపోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. జీవోతో విధానపరమైన అనుమతి ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా, ఒక్క జర్నలిస్టు పేరు మీద కూడా ఒక పట్టా కూడా జారీ కాలేదని ,ఈ విషయంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. 'జీవో ఉంది, భూమి ఉంది, అర్హత ఉంది. అయినా జర్నలిస్టులు రోడ్డుపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?' అని ఆయన నిలదీశారు. జర్నలిస్టుల భూమిని ఆక్రమించేందుకు ఎవరైనా కుట్ర పన్నారా? అనే అనుమానాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు. ఇలాంటిదే జరిగితే ఈ విషయాన్ని ఎండగడతామని హెచ్చరించారు.ఖమ్మం జర్నలిస్టుల భూమి పంపిణీ విషయంలో అధికారులు హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ కేసులో వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ఖమ్మం జర్నలిస్టులకు వర్తించదని రెవిన్యూ అధికారులు, న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నా ఎందుకు జర్నలిస్టులను మభ్యపెడుతున్నారని దేవకి వాసుదేవరావు ప్రశ్నించారు. సంబంధంలేని తీర్పును అడ్డు పెట్టుకుని ఖమ్మం జర్నలిస్టుల సంక్షేమ అంశాన్ని అడ్డు కోవడం న్యాయబద్ధం కాదని, కలెక్టర్ కు ఒక్కమాట చెబితే పనయ్యే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీ పై మభ్యపెట్టడమేమిటని ఘాటుగా వ్యాఖ్యానించారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి శత్రువులు కాదని, ప్రజల గొంతుకగా పనిచేసే బాధ్యతాయుత వర్గమని దేవకి వాసుదేవరావు స్పష్టం చేశారు. అలాంటి వర్గాన్ని గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఒకేలా నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. జీవో ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల భూమిని అర్హులైన ఖమ్మం జర్నలిస్టులకు వెంటనే అప్పగించేంతవరకు బీజేపీ మౌనంగా ఉండబోదని,



అవసరమైతే జర్నలిస్టుల ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన తేల్చిచెప్పారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటం వ్యక్తిగత సమస్య కాదని, ఇది వృత్తి గౌరవం, భద్రతకు సంబంధించిన మౌలిక హక్కుల ఉద్యమమని పేర్కొంటూ, మంత్రులు తక్షణమే స్పందించి తమ ఇలాఖాలోనే న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, టిబిజేపి జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, జిల్లా నాయకులు ఎలుగోటి వెంకట్, కప్పల మధు, కందరబోయిన నాగకృష్ణ, షేక్ సోందుమియా, మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఉద్యమానికి కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా ఉద్యమాత్మకంగా ముందుకు సాగుతామని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు.

# ఘనంగా సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## దోపిడీరహిత సమాజ నిర్మాణమే సీపీఐ లక్ష్యం

## :రాష్ట్ర కార్యదర్శి వివిఎస్. బోస్

**ఉప్పల్ (అక్షర కలం)డిసెంబర్:26**

భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, అమూల్యమైన త్యాగాలు, వర్ణనాతీతమైన సమరశీల పోరాటాలు, ఉద్యమాలతో నిండిన మహోన్నతమైన చరిత్ర సీపీఐది అని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్. బోస్ అన్నారు. సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ డివిజన్ ఆధ్వర్యంలో ఎలిఫెంటా సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఎర్రజెండాను సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి ఎగురవేశారు. అనంతరం మహిళ కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్. బోస్ మాట్లాడుతూ వందేళ్ల ఘనమైన చరిత్రతో శత వార్షికోత్సవాలను సీపీఐ సముపార్జన చేసిందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర నేటి, భావితరాలకు లెనినిజం,మార్క్సిజం సిద్ధాంతం,అధ్యయనం,ఆచరణ, వీరోచిత పోరాటాలు ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమాలు, అపారమైన త్యాగాలు,అనుభవాలు, ప్రజల ఆశాకిరణంగా ఎదుగుదల సంక్షోభాల




ఆటుపోట్లు,విజయాలు పరాజయాలు, దేదీప్యమానంగా ప్రకాశిస్తూ ఉత్తేజాన్ని నింపడం డీలాపడడం, పెరగడం, తగ్గడం, ఉద్యమం ఎత్తుపల్లాలు, కమ్యూనిస్టు నైతికతను బోధించే వర్గపోరాటల చరిత్ర అని అభివర్ణించారు.సమాజ మార్పు కోసం ఉద్యమించే ఉద్యమకారులకు సీపీఐ మార్గదర్శకంగా నిలిచిందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వలస పాలనపై కన్నెర్రజేస్తూ, దోపిడీరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా, ఎర్రజెండాను సమున్నతంగా ఎగరేస్తూ, ఆవిర్భవించిన పార్టీ సీపీఐ అని అన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రాచరికపు విధానాలను అవలంభిస్తుందన్నారు. రాజ్యాంగంను మార్చి మనువాద భావజాలాన్ని దేశ ంపై రుద్దడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలోని ప్రజలందరినీ కులాలు, మతాలకు అతీతంగా సంఘటిత పర్చడానికి సీపీఐ అహర్నిశలు ప్రజలవైపు నిలుస్తుం దన్నాం ు.దేశంలో



ప్రత్యామ్నాయం దిశగా సీపీఐ అడుగులు వేస్తుందన్నారు.సమ సమాజ స్థాపన,సోషలిజం స్థాపనే సీపీఐ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా, లక్ష్మీ నారాయణ, నర్సింహా రావు, భిక్షపతి, కృపాకర్, నర్సింగరావు, ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నేతలు గిరిబాబు, స్వప్న, నర్మద, మహేష్, పాల్గొన్నారు.

# మర్లపాడులో ఉచిత వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన: మట్టా.

**అక్షర కలం/ సత్తుపల్లి**

ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల కురమగూడెం లోని అంగన్వాడీ కేంద్రం,మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద కూపర్ విండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు కార్పోరేట్ సామాజిక బాధ్యత(సి.ఎస్.ఆర్) లో భాగంగా సుమారు 07 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆర్ ఓ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను నేడు శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టా దయానంద్ ప్రారంభించారు. చీఫ్ సేల్స్ ఆఫీసర్ ముచ్చనపల్లి శ్రావణ్ సాయి మాట్లాడుతూ ఉచిత వాటర్ ప్లాంట్ కు విద్యుత్ కొరత ఏర్పడి ఆటంకం కలగకుండా ఉండేందుకు మద్దతుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు..తన తండ్రి ముచ్చనపల్లి రత్నాకర్ రావు(భద్రకాళి),మేనమామ మాటూరి రామకృష్ణ



చైతన్య ల జ్ఞాపకార్థం తమ సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు,సమాజ సేవకు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.తమ కులదైవం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి మాతా ఆజ్ఞ మేరకు ఆర్యవైశ్యులు నిజాయతీగా వ్యాపారాలు చేస్తూ సంపాదనలో కొంత భాగం పుణ్యక్షేత్రాల సందర్శనకు,సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయాలని చెప్పారని అది కూడా పాటిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాస్ర చంద్రశేఖర్ రెడ్డి సర్పంచ్ ఆంధ్రయ్య ఉప సర్పంచ్ మందపాటి వేంసూర్ సర్పంచ్ ఫకృద్దీన్ రాఘవరెడ్డి మాజీ సర్పంచ్ భీమిరెడ్డి పావని శ్రీనివాస్ రెడ్డి గరికపాటి శ్రీనివాసరావు పరసా రాంబాబు మాటూరి నరసింహారావు,కొత్తా రామారావు,మల్లూరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి మున్సిపాలిటీ కి సరిపడినంత మిషన్ భగీరథ నీరు విడుదల చేయండి

**సంగారెడ్డి పట్టణానికి సరిపడినంత నీటి సరఫరా జరగాల్సిందే**

**మిషన్ భగీరథ, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన రివ్యూ సమావేశం లో అధికారులకు స్పష్టం చేసిన జగ్గారెడ్డి, నిర్మల, కూన సంతోష్**

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..**

సంగారెడ్డి మున్సిపాలిటీ కి ప్రతీ రోజు 8.5 ఎం.ఎల్.డి నీటిని కేటాయించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించిన సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్యరాజంపేట పంప్ హౌజ్ నుండి వెలుగు ఆఫీస్ పంప్ హౌజ్ కు ఇంటర్ కనెక్టివిటీ లైన్ ను పునరుద్ధరించాలని కలెక్టర్ కు



వినతిలి సంగారెడ్డి మున్సిపాలిటీ కి మిషన్ భగీరథ నీటి సరఫరా విషయం పై కలెక్టర్ ప్రావీణ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. జగ్గారెడ్డి, నిర్మల, కూన సంతోష్ సమక్షం లో జరిగిన ఈ సమీక్ష సమావేశం లో మిషన్ భగీరథ, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు. గత కొద్ది నెలలుగా సంగారెడ్డి పట్టణ పరిధి లో మిషన్ భగీరథ నీరు పూర్తి స్థాయిలో సరఫరా జరగడం లేదని కూన సంతోష్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సంగారెడ్డి మున్సిపాలిటీకి మిషన్ భగీరథ నుండి 9 ఎం.ఎల్.డి నీటి సరఫరా అగ్రిమెంట్ ఉండగా గత కొద్ది నెలల నుండి కేవలం 7 ఎం.ఎల్.డి మాత్రమే సరఫరా అవుతుందని కలెక్టర్ కు వివరించారు. దీనితో సంగారెడ్డి న్యూ టౌన్ కు నీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఈ విషయమై మిషన్ భగీరథ అధికారులు వివరణ ఇస్తూ సింగూర్ ప్రాజెక్ట్ నుండి నీరు సరఫరా చేసే 9 పంపులలో ప్రస్తుతం ఏడు పంపులు నడుస్తున్నాయని, త్వరలో ఎనిమిదో పంప్ అందుబాటులోకి వస్తుందని అప్పుడు సరఫరా కు ఇబ్బందులు ఉండవని వివరించారు. క్రమం తప్పకుండా సంగారెడ్డి పట్టణానికి .5 ఎం.ఎల్.డి నీటి సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఈ నీటి సరఫరా కు అదనంగా రాజంపేట్ పంప్ హౌజ్ నుండి వెలుగు ఆఫీస్ పంప్ హౌజ్ వరకు గతంలో ఉన్న ఇంటర్ కనెక్టివిటీ లైన్ ను పునరుద్ధరించాలని జగ్గారెడ్డి కలెక్టర్ ను కోరారు. తద్వారా మిషన్ భగీరథ కు అదనంగా నీటి సరఫరా జరుగుతుందని, సంగారెడ్డి మున్సిపాలిటీ కి భవిష్యత్తు లో నీటి ఇబ్బందులు ఉండవని వివరించారు. లైన్ పునరుద్దరణ కు రూ.40 లక్షలు ఖర్చవు తుందని మున్సిపల్ అధికారులు తెలుపగా, వెంటనే ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఉపాధి హామీ పనులను నష్టం చేసే విబి జి రాంజీ బిల్లు కార్మిక నాలుగు లేబర్ కోడ్ ఎత్తివేయాలి జీవో కాపీల దగ్ధం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ వ్యవసాయ కాల్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు. జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కార్మిక కర్షక వ్యవసాయ కూలీ హక్కులను కాలువ రాస్తూ పార్లమెంటులో మెజార్టీ ఉందని దుర్మార్గమైన బిల్లులను ప్రవేశ పెడుతూ ఉపాధి హక్కులను కాలరాస్తున్నారు వ్యవసాయ కూలీలకు హాని కలిగించే విబిజీ రామ్ జి బిల్లు బిల్లును రద్దు చేయాలని దాని స్థానంలో గతంలో ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ హామీ చట్టమును అమలు చేయాలని కార్మికులకు హాని కలిగించే హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లి రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు రైతు సంఘం జిల్లా జిల్లా కమిటీ



ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జీవో కాపీలను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో పొన్నం వెంకటేశ్వరావు మాదినేని రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి కూటమి అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు కావస్తున్నది ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి పోతు పెట్టుబడుదారులు కార్పొరేట్ శక్తులకు లాభం కలిగించే అనేక చట్టాలను చేస్తూ ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకన్న చేస్తూ దేశ సంపదను వారు లూటీ చేసేందుకు దోహదం పడుతున్నారు అదే క్రమంలో పార్లమెంట్లో అనేక చట్టాలను వారికి ఉపయోగపడే విధంగా చేస్తున్నారు ఇటీవల కాలంలో ఆర్ఎస్ఎస్ ఆజ్ఞల మేరకు అనేక సంస్థల పేర్లను మారుస్తూ 2005లో ఏర్పడ్డ మహాత్మా గాంధీ గ్రామీణ హామీ చట్టం రద్దుచేసి దాని స్థానంలో వికసిత్ భారత్ రోజ్గార్ అజీవిక మిషిన్ వి బి జి రాంజీ బిల్లును తీసుకురాటం దీని ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో కూలీలకు పనిరోజులు తగ్గిపోయి రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం భారం పడుతూ భవిష్యత్ కాలంలో ఉపాధి పూర్తిగా కోల్పోయే విధానాన్ని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తుంది వెంటనే ఈ బిల్లును రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం సిఐటియు నాయకులు జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ ఎస్ కే మీరా మధు వాసిరెడ్డి ప్రసాద్ పడిగల నాగేశ్వరరావు వడ్లమూడి నాగేశ్వరరావు సిఐటియు ఉపేందర్ మొర్రి మేకల వెంకన్న ఆమంచి ఎస్ కే ఇమామ్ నాగరాజు ప్రతాపనేని వెంకటేశ్వరరావు గుండె వెంకట్రావు సైదులు తీగల వెంకటేశ్వర్లు సారంగి పాపారావు రంగు హనుమంత చారి జంగం నగేష్ కూచిపూడి మధు హనుమంతరావు యాదగిరి తదితరులు పాల్గొన్నారు ఇట్లు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం సిఐటియు జిల్లా కమిటీలు యర్రా శ్రీనివాసరావు సిఐటియు ఉపేందర్ పాల్గొన్నారు.



# శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ





## పూజలో పాల్గొన్న ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..**



సదాశివపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ శుక్రవారం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేశవ్ గురు స్వామి సమక్షంలో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముత్తంగి నర్సింగ్ రావు భజన మండలి భక్తి పాటలు ఆలపించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తి పరవశంతో మునిగిపోయింది. ఈ మహోత్సవంలో అయ్యప్ప స్వాములు, మహిళలు, భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింత సాయినాథ్, మాజీ జడ్పీ చైర్మన్ జైపాల్ రెడ్డి ,మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ లు అపర్ణ శివరాజ్ పాటిల్, పట్నం విజయలక్ష్మి సుభాష్, గురు స్వాములు గోనె శంకర్ సుధాకర్, నాయుడు,చింత గోపాల్, చెన్నయ్య,మాజీ కౌన్సిలర్లు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఎం లెప్రసి సర్వే చేయములి

**ఏఎన్ఎం అందరిని రెగ్యులర్ చేయాలి- సిఐటియు డిమాండ్**




**అక్షర కలం నిర్మల్**

ఏఎన్ఎం జిల్లా కమిటీ సమావేశం ఎస్ టి యు భవనంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బొమ్మెన.సురేష్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ లెప్రసీ సర్వే చేయము, 2021 నుండి 2024 సంవత్సర%శీ% లెప్రసీ డబ్బులు పెండింగ్ లో ఉన్నాయి వెంటనే విడుదల చేయాలి.2024 డిసెంబర్ 29న ప్రభుత్వం రాత పరీక్ష నిర్వహించడం జరిగింది, ఫలితాలను విడుదల చేయాలి, మరియు ఎన్సిడి ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలి,సమాన పనికి సమాన వేతనం కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలిరిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి.ఉద్యోగ భద్రత హామీ ఇవ్వాలి. ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం లకు నెలల పెండింగు వేతనాలు విడుదల చేయాలి, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం %ఖా% సమస్యను వెంటనే పరిష్కరించాలి,ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలి,అవుట్సోర్సింగ్ ఏఎన్ఎం ఎంప్లాయ్ ఐడి ఇవ్వాలి. ఈ సమస్య పరిష్కారం కాకుంటే చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ( సీఐటీయూ ) జిల్లా అధ్యక్షురాలు సుజాత, జిల్లా ప్రధాన కార్యదర్శి సరస్వతి, శోభ, లక్ష్మి, నుస్రత్ తదితరులు పాల్గొన్నారు.

# కైకొండాయిగూడెం గ్రామ ప్రజలకు క్రిస్మస్ ప్రేమ విందు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

యేసుక్రీస్తు స్వస్థత ప్రార్థన మందిర విశ్వసులు పాస్టర్ ఉదయ్ కుమార్ - సిస్టర్ రుతూ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు..తొలిత యేసుక్రీస్తు స్వస్థత ప్రార్థన మందిరం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎలక్ట్రానిక్ మీడియా %ద% నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ తో పాస్టర్ ఉదయ్ కుమార్ - సిస్టర్ రుతూ సంఘం సభ్యులు కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ వేడుకలు నిర్వహించారు..కైకొండాయిగూడెంలోని యేసుక్రీస్తు స్వస్థత ప్రార్థన మందిరం లో పాస్టర్ ఉదయ్




కుమార్ - సిస్టర్ రుతూ వారు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని వారు ఏర్పాటు చేసిన క్రిస్మస్ ప్రేమ విందు ను గ్రామ ప్రజలందరితో కలిసి కేక్ కట్ చేసి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో యేసుక్రీస్తు స్వస్థత ప్రార్థన మందిర సంఘం సభ్యులు రవి, వెంకటరమణ, శ్రీను, గోపికృష్ణ, శ్రీకాంత్, ప్రసాద్, వీరన్న, మరియమ్మ, లక్ష్మి, మరికొంతమంది సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..



# వంద సంవత్సరాల ప్రస్థానం లో పీడిత ప్రజల పక్షాన నిలిచిన ఎర్రజెండా.

**సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నాయిని రాజు.**



**ఇల్లందు / అక్షర కలం.**

భారతదేశంలో శ్రామిక,పీడిత వర్గాల విముక్తి కోసం, సోషలిజం స్థాపన కోసం ఎర్రజెండా పేదల పక్షాన నిలిచిందని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నాయిని రాజు, సర్పంచ్ అజ్మీర బిచ్చా, పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు.శుక్రవారం కొమరారం గ్రామంలో వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాన్ని నెమరవేసుకుంటూ ప్రజాపంథా ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసారు.ఈ జెండాను సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నాయిని రాజు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి సీపిఐ ఎంఎల్ ప్రజాపంథా కొమరారం గ్రామ కార్యదర్శి వాంకుడోత్ శంకర్ అధ్యక్షత వహించగా రాష్ట్ర జిల్లా నాయకులు నాయిని రాజు, అజ్మీర బిచ్చ, కాంపాటి పృధ్వి మాట్లాడుతూ 1921 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో 500 మంది ప్రతినిధులతో జరిగిన మహాసభలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. 2025 డిసెంబరు 26 నేటితో భారత కమ్యూనిస్టు ఉద్యమానికి 100 సంవత్సరాల ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంలో కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఎన్నో వీరోచిత పోరాటాలు,అలుపెరగని సాహసాలు, నిర్బంధం గాయాలతో, అమరత్వం తో ఎర్రజెండా కలబడి,నిలబడి అనేక ఫలితాలను ప్రజలకు సాధించిపెట్టిందని అన్నారు. కమ్యూనిస్టులు స్వతంత్ర పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించడంతోపాటు బ్రిటిష్ వలసవాదుల నిషేధాన్ని ఎదుర్కొంటూ ఉద్యమాన్ని నడిపారని అదేవిధంగా నిజాం నిరంకుశత్వం భూస్వాముల కు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిందని అన్నారు. ఈ వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో నక్సల్బరీ,శ్రీకాకుళం, గోదావరిలోయ, దండకారణ్యం తదితర ఉద్యమాల అనుభవం వరకు త్యాగాల దారితోపాటు అనేక గుణపాఠాలను,ఎన్నో అనుభవాలను అందించిందని అన్నారు. ఆ అనుభవాలతో భారతదేశంలో బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీని నిర్మించడమే అమరులకు నిజమైన నివాళి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య పాషా, వెలుగు శాంతారావు, మంగు,బాలు,మూడు చిన్న,భద్రు, ధర్మ,కాంపాటి వెంకన్న, అనుగోజు సత్యనారాయణ,పల్లె రాములు, కాంపాటి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# మత గ్రంథాలలో ఉన్న అసమానతలను, వివక్షలను బలపరిచే అంశాలను దగ్ధం చేసిన జై భారత్ సభ్యులు.

**ఇల్లందు / అక్షర కలం.**

మత గ్రంథాలలో ఉన్న అసమానతలను వివక్షలను బలపరిచే అంశాలను, మనువాద ప్రతులను శుక్రవారం జే కే బ్లూ డైమండ్ గ్రౌండ్లో భారత్ బీసీ పోరాట వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శివెలిమి శెట్టి వీరన్న ఆధ్వర్యంలో వాకర్స్ క్లబ్ సభ్యులు దగ్ధం చేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జై భారత్ ఆధ్వర్యంలో అసమానత వ్యతిరేక దినం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని మత గ్రంథాలలో ఉన్న అసమానతలను, వివక్షలను బలపరిచే అంశాలను దగ్ధం చేశారు. అనంతరం సభ్యులచే ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా జైభారత్ బీసీ పోరాట వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాదీజ్ఞాసి వెలిమిశెట్టి వీరన్న మాట్లాడుతూ జైభారత్ ఉద్యమం ప్రతి ఏటా డిసెంబర్ 26న అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని మత గ్రంథాల్లోని అసమాన తలను దేశవ్యాప్తంగా దగ్ధం చేయడం జరుగుతుందని అన్నారు. మతం మణి మాణిక్యాల బురద తట్ట అని అన్నారు.మత గ్రంథాలలో ఉన్న మణి మాణిక్యాలను తీసుకొని మత గ్రంథాలలో ఉన్న బురద తట్ట పారవేయాలని పిలుపునిచ్చారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

# అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన సిపిఐ పార్టీ



**నాంపల్లి అక్షర కలం**

సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండల కేంద్రం సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ సుదనబోయిన రమేష్ అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ. 100 వసంతాలు ముగించుకుని 101వ వసంతంలోకి అడుగుపెడుతున్నందున పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పార్టీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాదు సంస్థానాన్ని పరిపాలిస్తున్న నరహంతక నిజామును గద్దె దించడానికి దొరల భూస్వాముల సంస్థానాధీశులు దౌర్జన్యాలు, దోపిడి నుండి వెట్టి చాకిరి నుండి ప్రజలను విముక్తి చేయుటకై జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాలలో భూస్వాముల, దొరల ఆగడాల నుండి ప్రజలకు విముక్తి కల్పించి, భూమిలేని పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన మహోత్తర చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశం స్వతంత్రం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటాలను త్యాగాలను నేటి యువతరానికి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురలీకృష్ణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నేతాళ్ళ రాజు, మండల కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, నేరళ్ళ సైదులు,గిరి స్వామి, బుషిపాక యాదయ్య, అగ్గిరాజు,కానుగుల మహేష్,గొడ్డెటి సత్తయ్య,పల్లేటి దశరథ, పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

**-సిఐటియు నాయకుల డిమాండ్**

**-కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నల్లజెండాలతో నిరసన**

**-గ్రామాన ప్రజలను చైతన్యపరిచి ఉద్యమంలోకి తీసుకొస్తామని హెచ్చరిక**



**అక్షరకలం నల్గొండ**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం సుభాష్ విగ్రహం దగ్గర నల్లజెండాలతో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతాంగం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన సందర్భంగా కనీస మద్దతు ధర చట్టం చేస్తామని విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చి దొడ్డిదారిన అమలు చేయడానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు. స్వాతంత్రానికి ముందు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ అనుకూల, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేసి విబిజి రాంజీ అనే కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని దీని ద్వారా రాష్ట్రాలకు 40 శాతం నిధులు వాటా ఉండాలని చెప్పడం వలన ఈ పథకం నిర్వీర్యమై పనులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికుల కు ఉన్న కొద్దిపాటి హక్కులను కూడా తొలగించి కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా తెస్తున్న చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని దశలవారీగా జనవరి 19 కార్మిక కర్షక మైత్రి దినోత్సవం వరకు గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరిచి ఉద్యమంలోకి తీసుకొస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల, సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, బొజ్జ చిన్న వెంకులు, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి, సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, సంఘాల నాయకులు గంజి నాగరాజు, మన్నెం బిక్షం, పోలే సత్యనారాయణ, సర్దార్ అలీ, కట్ట అంజయ్య, బొల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం: ఎమ్మెల్యే

**పాత్రికేయుల రిలే నిరాహార దీక్షకు ఏలేటి సంఘీభావం.**





**నిర్మల్ అక్షర కలం**

అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తానని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు శుక్రవారం సంఘీభావం తెలిపారు. పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. నిర్మల్ లో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఢీ1 పట్టాల పేరుతో అన్యాక్రాంతం చేశారని దీనిపై పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి తో మాట్లాడి ఇళ్ల స్థలాలు కేటాయించేలా




చర్యలు తీసుకుంటానని తెలిపారు. లేదంటే రాబోయే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో పాత్రికేయులకు అండగా నిలిచి వారి న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, ముత్యం రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్ (చందు), పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, జిల్లా %దీజేవీ% అధ్యక్షులు ఒడిసెల అర్జున్, మాజీ కౌన్సిలర్లు భూపతి రెడ్డి, నరేందర్, నవీన్, పట్టణ నాయకులు అల్లం భాస్కర్, జుట్టు దినేష్ , భరత్, విజయ్, బంటి, తో పాటు నిర్మల్ జిల్లా జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు వినతి పత్రం




**నిర్మల్ డిసెంబర్ 26**

భారత రాజ్యాంగాన్ని రచించిన మీరు పాత్రికేయులకు న్యాయబద్ధంగా ఇచ్చే ఇళ్ల స్థలాలు ఇప్పించే దీవెన ఇవ్వాలని కోరుతూ నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీఆర్ ట్యాంక్బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పాత్రికేయులు వినతిపత్రం అందించారు ఏళ్ల తరబడి ఇళ్లస్థలాల కోసం తాము పోరాటం చేస్తున్నామని తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాసం శ్రీధర్,లక్ష్మీనారాయణ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి దెయ్యంగా దూసుకుపోతున్న సర్పంచ్ అంతటి భగవంతు



**మోత్కూర్ అక్షరకలం**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి సర్పంచిగా గెలిచిన తొలి రోజు నుండే గ్రామ అభివృద్ధి దిశలో దూసుకుపోతున్న అంతటి భగవంతు గ్రామంలో ఉన్న ప్రతి సమస్య నా సమస్యగా భావిస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామంలో ఉన్న సమస్యలు సిసి రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని గ్రామ ప్రజలకు అందే విధంగా చూస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి వార్డు తిరుగుతూ వార్డులో ఉన్న సమస్యలన్నిటిని తెలుసుకొని పరిశుభ్రత చేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రింగ్ రోడ్డుపై కారు బోల్తా మహిళ మృతి

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్లెపల్లి గ్రామానికి చెందిన కొత్తగడి శిరీష (32), భర్త కొత్తగడి సుజిత్ కుమార్ భార్య, శనివారం తెల్లవారుజామున 4:20 గంటలకు పెద్దగోల్కొండ రింగ్ రోడ్డుపై కారు బోల్తా పడిన ఘటనలో దుర్మరణం చెందారు. ఆకస్మికంగా జరిగిన ఈ ప్రమాదం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.



మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు శోకసముద్రంలో మునిగిపోయారు.

# యాసంగి కి రైతు లకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**ఇర్కోడ్, చందలా పూర్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలి**

**కాలువల్లో పెరుక పోయిన తుంగా, చెత్త ను పూడిక తీయాలి**

**ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**అక్షర కలం సిద్దిపేట డిసెంబర్ 26:**

వచ్చే యాసంగికి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పంట పొలాలకు నీరు అందించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఇరిగేషన్ అధికారులను కోరారు. శుక్రవారం సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతుతూ గత యాసంగి లో ప్రభుత్వం సరైన ప్రణాలిక లేక రైతుల పంట పొలాలకు సాగు నీరు అందించడంలో ఇబ్బందులు పడ్డారని నా స్వంత డబ్బులు ఇచ్చి తాత్కాలిక కాలువలు తీసి నీరు అందించే పరిస్థితి వచ్చిందని అది దృష్టిలో పెట్టుకొని వచ్చే యాసంగి వరకు శాశ్వత కాలువలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమగు భూసేకరణ చేపట్టాలని కాలువల నిర్మాణానికి కావాల్సిన నిధులు ఇవ్వాలని ఫోన్ లో కలెక్టర్ ను కోరారు. యాసంగి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఇర్కోడ్, చందలపూర్ లో నిర్మించే లిఫ్ట్ పనులు వేగవంతం కావాలని కోరారు. అదేవిదంగా నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న చెక్ డ్యామ్ పనులు త్వరిత గతిన చేపట్టాలని చెప్పారు. కాలువల్లో పేరుక పోయిన తుంగా, చెత్త చెదారం పూడిక తీయించాలని అధికారులతో చెప్పారు. నియోజకవర్గంలో పలు పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ గోపాల్ కృష్ణ, ఈఈ శంకర్, డిఈ చంద్ర శేఖర్,శిరీష, వినయ్, ఆంజనేయులు, విద్యా సాగర్, వెంకటేష పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.

**రూ.30 లక్షలతో హనుమాన్ ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**

**అక్షర కలం: నిర్మల్**

నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్ కాలనీలో రూ. 30 లక్షలతో శ్రీ కార్య సిద్ధి హనుమాన్ ఆలయ ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ముందుగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, ఆడెపు సుధాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, తాజా మాజీ కౌన్సిలర్లు నవీన్, నరేందర్, భూపతి రెడ్డి, స్థానిక నాయకులు గంజి రాజు, స్వప్నిక్ , పట్టణ బీజేపీ నాయకులు అల్లం భాస్కర్, శ్రీరామోజు నరేష్, వోడ్నాల రాజు, భరత్, జింక సూరి, నర్సయ్య, ఉత్తూరు పోషెట్టి, మురళి, కన్నా, సతీష్, నంద కిషోర్, నూకల సంతోష్, భీమ్ రావ్, బంటి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955